



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 15, ఏప్రిల్ 2026 16 పేజీలు




## దేశ సేవలో కాంగ్రెస్ చరిత్ర
# అద్వితీయం

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో...



ఘనంగా జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకార మహోత్సవం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

దేశ సేవలో కాంగ్రెస్ చరిత్ర అద్వితీయం అని...తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి






























# దేశ సేవలో కాంగ్రెస్ చరిత్ర అద్వితీయం

### మొదటి పేజీ తరువాయి..

విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సంజీవరెడ్డి భవన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో నూతనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ద్వారా ఎంపికైన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, కోశాధికారి, అధికార ప్రతినిధులకు, కార్యదర్శులకు, ఎగ్జిక్యూటివ్ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకార మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామారెడ్డి పాల్గొన్నారు.. నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు.. ప్రమాణ స్వీకార మహోత్సవం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సభాధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాపాడుకోవాలని, కార్యకర్తలు లేనిదే మనం లేమని ఆయన అన్నారు.. గ్రామస్థాయిలో పార్టీని పాటిష్ట పరుచుకోవాలనీ, పార్టీ లేకుండా ప్రభుత్వాలు లేవని, ఆనాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లాఠీ దెబ్బలు తిని ఉండకపోతే జైలు జీవితం గడిపి ఉండకపోతే, పార్టీ కోసం శ్రమించి ఉండకపోతే, పార్టీ అభివృద్ధి జరిగి ఉండేది కాదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు..



ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా ఆనాడు అమిత్ షా అవమానించారని ఆరోపించారు. , రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి, వారి అనుకూలమైన మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చేందుకు కుటిల ప్రయత్నం జరుగుతున్న తరుణంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను సాహసోపేతంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచి , పార్టీ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపారని ఆయన అన్నారు..అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతిక విలువలను సంరక్షించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ నిర్దేశించిన సూచనలకు అనుగుణంగా నడుచుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు..అనంతరం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు కానీ , మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు కానీ, మీ కృషి ఫలితమేనని, మీ శ్రమతోనే ఈ అద్భుత ఫలితాలు వచ్చాయని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోవు రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా... ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి పొంగులేటి అన్నారు.. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ.. వాటి అమలు కోసం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ ఫలాలను అందించేందుకు వెనుకడుగు వేయకుండా ఎక్కడా రాజీ పడకుండా తమ ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు..అనంతరం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రామిరెడ్డి మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త శ్రమతోనే పార్టీ నిరంతరం ముందుకు సాగుతుందని, పార్టీ కార్యకర్త శ్రమతోనే పార్టీ అభివృద్ధి పథంలో ఉంటుందన్నారు..



# పేకాట రాయుళ్ళు అరెస్ట్

**కొణిజర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
మండల పరిధిలో వెంకటాపురం శివారు, వైరా చెరువు కట్టప్రక్కన మంగళవారం సాయంత్రం సమయంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు, స్థానిక పోలీస్ అధికారి ఎస్సై సూరజ్, సిబ్బందితో పేకాట స్తావరంపై దాడి చేయగా ఎనిమిది మంది వ్యక్తులు పట్టుబడ్డగా,ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు,పట్టుబడిన వారి దగ్గర నుండి 20 వేల రూపాయల నగదు, ఒక మోటార్ సైకిల్, ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చెందుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చెర్యలు తప్పవని తెలిపారు. కాగా అరెస్టయిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# గురుకుల స్టేట్ ర్యాంకర్‌ను అభినందించిన కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన ఈ. సాత్విక ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్టేట్ ర్యాంకు సాధించటం విద్యార్థులందరికీ ఆదర్శం. సాధారణ మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అయిన సంతోష్ బాబు కుమార్తె ఇంతటి ఘనతను సాధించటంతో పాటు, గురుకులంలో ఇంటర్ విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించినందుకు జిల్లా కలెక్టర్ సాత్వికను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటర్ బైపీసీలో 1000కి 991 మార్కులు సాధించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యున్నతమైన ప్రతిభగల



ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారనటానికి నిదర్శనం సాత్వికేనన ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివించే ,వారికి దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు సైతం ఎవరికి తీసిపోరని నిరూపించింది,అని అన్నారు .భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనుకున్న లక్ష్యాన్ని చేరేలా సాత్వికను ఆశీర్వదించారు.

## జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోమ్లా నాయక్ ను పరామర్శించిన కామేపల్లి నాయకులు

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బానోత్ సోమ్లా నాయక్ ను కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం



పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, ఏపూరి మహేందర్ కుమార్,కామేపల్లి సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల వసతి గృహంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన సంక్షేమ అధికారి జంగం వేణు

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులంల బాలుర వసత గృహం లో డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ 135 వ,జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు.అంబేద్కర్ జయంతిని ఘనం గా నిర్వహించడం జరిగింది. వేడుకల్లో విద్యార్థులు, వసతి గృహ సిబ్బంది పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వ్యాసరచన పోటీల్లో ముగ్గురు విజేతలను ఎంపిక చేయడం జరిగింది.పి.భారత్ ఎని మిదో తరగతి,కే.నరేష్ ఏడవ తరగతి,పి. మురళి ఎనిమిదో తరగతికి ప్రథమ, ద్వితీ య,తృతీయ బహుమతులు,వ్యాసరచన పోటీలో పాల్గొన్న మిగతా విద్యార్థులకు కాన్సోలేషన్ బహుమతులను వసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు అందజే శారు.అనంతరం సంక్షేమ అధికారి జంగం వేణు మాట్లాడుతూ విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించి న ముఖ్యమైన సంఘటనలు వివరిస్తూ వాటిని ఆదర్శంగా తీసుకుని ఆదర్శవం తమైన విద్యార్థులుగా తయారవ్వాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది.

## కామేపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను కామేప ల్లి మండలంలో గ్రామ గ్రామాన, వాడవా డల్లో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు.వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.అంబేద్కర్ జ యంతి ఉత్సవాలను పార్టీలకతీతంగా అందరూ ఘనంగా నిర్వహించారు.కొత్త లింగాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,సర్పంచ్ ఇట్టా శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య పాల్గొన్నారు. అదే విధంగా పండితాపురం, రుక్కితండ గ్రా మాల్లో జరిగిన జయంతి వేడుకల్లో డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, రుక్కి తండా సర్పంచ్ గుగులోత్ రమా దేవి రవి,కామేపల్లి లో జరిగిన కార్యక్రమం లో జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు అజ్మీర రాజు నాయక్, కంపసాటి సురేష్,నాగండ్ల లక్ష్ మణ్ చౌద రి, హరి ప్రసాద్, పాలే మధు, దుద్దుకూరి రాంబాబు,ముత్తేబోయిన రాంమూర్తి,చిప్పలపల్లి శ్రీనివాస్,లకావత్ లాలు,అంగ డాల అనంతారాములు,శెట్టి సంతోషరా వు, గోకర ఉపేందర్,పెరుగు రాము, బొం గాని కృష్ణ, పుచ్చకాయల గణేష్, గోపీచం ద్, సంజయ్,నరేష్, రామకృష్ణ,సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ,బిజెపి జిల్లా నాయకులు జర్పల రామారావు, భూక్య శ్రీను నాయక్, పోలూరి రామచంద్రయ్య,బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కన్న మాల రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పలు గ్రామాల్లో సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 137వ యంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పినపాకలో సర్పంచ్ గుర్రం శ్రీను ఆధ్వర్యంలో యువకులు ద్విచక్ర వాహనాల ర్యాలి నిర్వహించి,





అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేద్కర్ నగర్‌లో సర్పంచ్ మర్స కట్ల ఇందిర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు, ఎంఈఓ, ఉప సర్పంచ్ మర్స కట్ల బాబు ఆధ్వర్యంలో నివాళుల ర్పించారు. గ్రామపంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు పాల్గొన్నారు. అన్నారుగూడెంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్‌రావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

## చలివేంద్రం ప్రారంభం ప్రారంభించిన సర్పంచ్ పెరిక

*తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ప్రారంభించారు. మంగళవారం తహశీల్దార్ టి.





కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు, డిప్యూటి తహశీల్దార్, కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డికు, ఎంపిడిఓ శ్రీధర్‌రాజు లకు మంచి నీళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో బాటసారులకు, ప్రయాణీకులకు ఎంతో ఉపయోగప డుతుందని, పంచాయితీ సిబ్బంది ప్రజలకు ఇబ్బంది కలగకుండా చలివేంద్రంకు వచ్చే వారికి త్రాగు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, ఈఈ పుష్పలత, ఏఈ సింధు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిమందు సేవించి యువకుడు మృతి - నేత్రదానంతో ఇద్దరికి వెలుగు

*ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 14:*

ముదిగొండ మండలం ముత్తారం గ్రామానికి చెందిన తాళ్ల సందీప్ (22) అనే యువకుడు గడ్డిమందు సేవించి మృతి చెందిన విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. వృత్తిరీత్యా మెకానిక్‌గా పనిచేస్తున్న సందీప్ కొంతకాలంగా మానసిక స్థితి బాగోలేకపోవడంతో పాటు కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఆవేశానికి లోనై గడ్డిమందు సేవించిన సందీప్‌ను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి, ప్రాణాపాయ స్థితిలో కొంతసేపు పోరాడిన అనంతరం మంగళవారం తుదిశ్వాస విడిచాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. తండ్రి తాళ్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. కన్నీటి సముద్రంలో తండ్రిమార్చురిలో కుమారుడి మృతదేహాన్ని చూసిన తండ్రి తాళ్ల రమేష్ ఆవేదనతో కన్నీరుమున్నీరయ్యాడు. చేతికి వచ్చిన కొడుకు ఇలా దూరమవుతాడని ఊహించలేదంటూ విలపించగా, అక్కడున్న వారందరూ కంటతడి పెట్టుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. నేత్రదానంతో మహత్తర నిర్ణయం తీవ్ర దుఃఖంలోనూ సందీప్ కుటుంబం గొప్ప మనసు చాటుకుంది. అతని మరణానంతరం కళ్లను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాలని నిర్ణయించారు. వైద్యుల పర్యవేక్షణలో నేత్రాలను సేకరించి అవసరమైన వారికి పంపించారు. ఒకవైపు యువకుడి మృతి బాధను మిగిల్చినా, నేత్రదానం ద్వారా మానవత్వానికి ఆదర్శంగా నిలిచారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

*ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 14( ప్రభాత వార్త )*





రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. మత్తుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నగరం కైకొండాయిగూడెం చెందిన పందుల పనింద్ర కుమార్ (18) రాగం లోకేష్ (16)మంగళవారం మధ్యాహ్నం బైక్ పాండురంగపురం వెళ్లారు. తిరిగి కైకుండగడం వస్తుండగా జయనగర్ కాలనీ బోర్డు సమీపంలో ఒక వ్యక్తిని తప్పించే బోయి పోలీస్ చెక్ పోస్టుకు వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పనింద్ర కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా లోకేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఫణింద్ర డిగ్రీ, లోకేష్ ఇంటర్ చదువుతున్నారు. అప్పుడే ఇంటి వద్ద నుండి వెళ్లిన తమ కుమారులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. యువకుల మృతితో కైకొండయిగూడెంలో విషాదఛాయలు అలుముకున్నా

## తల్లాడ మండలంలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి సుడిగాలి పర్యటన

### బాలపేట సర్పంచ్‌ను సన్మానించి మంత్రి, ఎమ్మెల్యే

*తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. నూతనకల్‌లో ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించి, లబ్దిదారులకు నూతన వస్త్రాలు సమర్పించారు. అలాగే బాలపేటలో పంచాయితీ కార్యాలయాన్ని సర్పంచ్ కోసూరి ధనలక్ష్మితో కలిసి ప్రారంభించగా కార్యదర్శి కార్యాలయాన్ని గతంలో సర్పంచ్‌గా పోటీచేసి ఓడిపోయిన పాలెపు రామారావుతో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా బాలపేటలో కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. అనంతరం తల్లాడలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యేతో కలిసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే కలిసి కార్యాలయాన్ని కలియదిరిగారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వైరా ఏసిపి సారంగపాణి, సిఐ వెంకట కృష్ణ, ఎస్సై వెంకట కృష్ణ, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీధర్ రాజు, ట్రాన్స్ కో ఏఈ రాయల ప్రసాద్, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, నాయకులు ఎర్రి నర్సింహారావు, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, దగ్గుల రఘుపతిరెడ్డి, కాంట్రాక్టర్ వెదురు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## కేటీపీఎస్‌లో ప్రమాదం.. ఆర్టిజన్ కార్మికుడికి స్వల్ప గాయాలు

*.పాల్వంచ టౌన్, ఏప్రిల్ 14,ప్రభాత వార్త :*



కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) 5వ ప్లాంట్లో గురువారం చిన్న ప్రమాదం చోటుచేసుకుంది. ఈఎస్పి హాప్పర్స్ పరిసరాల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుడు పగడాల రమేష్ జారి కిందపడినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే సహచర ఉద్యోగులు అప్రమత్తంగా స్పందించి రమేష్‌ను పైకి లేపి సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అవసరమైన సిటి స్కాన్ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేటీపీఎస్ 5!!6 పవర్ ప్లాంట్ సీఈ మాట్లాడుతూ, ˇరమేష్ జారి పడటంతో స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. ఎటువంటి తీవ్రమైన ప్రమాదం లేదు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది" అని వెల్లడించారు.

## విద్యుదాఘాతానికి యువకునికి గాయాలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి గ్రామంలో విద్యుత్ షాక్ కుగురై ఒక యువకునకు తీవ్ర గాయాలయ్యాయి పెద్ద నల్లబెల్లి గ్రామంలోని ఒక రైస్ మిల్ వద్ద విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక యువకడు విద్యుత్ షాక్ కు గురయ్యాడు దీంతో సమాచారం అందుకున్న108 సిబ్బంది ఈఎంటి వెంకట్ పైలెట్ కళ్యాణ్ లు 108 వాహనం ద్వారా క్షతగాత్రున్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం ఆ యువకుని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తుంది

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి: రెండు ట్రాక్టర్ల సీజ్

*ములకలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు మెరుపు దాడి చేపట్టారు. ముందస్తు సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ఎస్సై మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వాహనాలను గుర్తించారు. వెంటనే చర్యలు తీసుకుని రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి ములకలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు. ప్రస్తుతం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## రాయపట్నం లో 8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

*మధిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్ సిఐ దోమల రమేష్ నేతృత్వంలో మంగళవారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న కొంతమంది పారిపోగా ఎనిమిది మంది ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.3150 నగదును మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. పేకాట స్థావరం దాడి లో ఎస్సై ఎం.కిషోర్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు మధిర టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవ్వరైనా పేకాట ఆడినా నిర్వహించడం జరిగిన వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టౌన్ సీఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అంబేద్కర్ చూపిన మార్గంలో నడుద్దాం

**- అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం**

**- మాజీ సర్పంచ్ చందు నాయక్**



**సారపాక ,ప్రభాతవార్త :** మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వెంకటరమణ సేవ సమితి సారపాక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల లో ముఖ్య అతిధి గా సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేత్కర్ అందరి వాడు అని, ఆయన చూపిన మార్గం లో అందరం నడవాలి అని అన్నారు.డాక్టర్ బి. ఆర్. అంబేత్కర్ జీవిత కాలం లో ఆయన పడ్డ కష్టాలు ఇంకెవ్వరు పడకూడదు అని బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసి,ఆయన రాజ్యాంగ రచనలతో అందరికి సమానత్వం ఉండాలని సూచించారు అని ఆయన అన్నారు. సారపాక గ్రామం తన తండ్రి దివంగత ధరవత్ రాజు నాయక్ చేతుల మీదుగా ఎటు చుసిన 4 కిలోమీటర్లు విస్తరించ్చిందని ఆయన చేతుల మీదుగా పెరిగిన గ్రామం గా అభివర్ణించారు.సారపాక ప్రజలకు ఎల్లవేళలా అందుబాట్లో ఉండి సేవలు అందిస్తాను అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమం లో సేవ సమితి అధ్యక్షురాలు దాసరి వెంకట రమణ, జానకమ్మ, రాణి, జె. బి. యూత్ యువకులు మోహన్, రాంబాబు, తుమ్మల కిరణ్, చెలికాని జర్జ్, గణేష్, శ్రీను, రంగా ఇంకా అంబేత్కర్ శ్రీ కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్‌కి ఘన సన్మానం



**సారపాక,ప్రభాతవార్త:** ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించి సంచలనం సృష్టించిన బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ ని గ్రామ సర్పంచ్ కిషోర్, ఉప సర్పంచ్ రమేష్ లు మంగళవారం ఘనంగా సన్మానించారు, సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులను సన్మానించారు .అందులో 20 మంది విద్యార్థులు బ్రిలియంట్ విద్యార్థులు ఉండడం గమనార్హం. ప్రత్యేకంగా స్టేట్ 4వర్యాంక్ 466/470 పావని, స్టేట్ 5వ ర్యాంక్ బన్యశ్రీ 465/470, స్టేట్ 6వ ర్యాంక్ ర్యాంక్ భవ్యశ్రీ 464/470 లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈఓ యదుసింహారాజు, ఎస్సై మెడ ప్రసాద్, ఈవో మహేష్, పాలకమండలి సభ్యులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

- కలాన్ని ఆయుధంగా మలిచి రాజ్యాంగాన్ని రచించినమహనీయుడు

- ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు



**చర్ల, ఏప్రెల్ 14, (ప్రభాతవార్త):** దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పలువురు అధికారులు,రాజకీయ నాయకులు, సర్పంచులతో కలిసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. అటువంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని. భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఏటీసీ కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.అనంతరం తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో కె ఈదయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే నేడు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం సమాన హక్కులు లభిస్తున్నాయని గుర్తు చేశారు.సీఐ రాజు వర్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశంలో అన్ని వర్గాల ప్రజల సామాజిక న్యాయం కోసం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు.అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్, పంచాయితీ కార్యదర్శి తోకల సురేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,పంచాయతీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు శ్రీనివాసరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ చీమలమర్రి మురళీకృష్ణ పోలిన లంక రాజు జిల్లా టిడిపి నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్రు బాలాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు అంబేద్కర్ విగ్రహ నిర్మాణ జయంతి ఉత్సవ కమిటీ సమన్వయకర్త కొంగూరు రమణారావు అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తడికల లాలయ్య మచ్చా రామారావువజయంతి ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు దొడ్డా ప్రభుదాస్ కొంగూరు నరసింహారావు కమిటీ కార్యదర్శి బందెల చంటి ఉపాధ్యక్షులు ఎడెల్లి గణపతి మచ్చ రాజా కోశాధికారులు మచ్చ వీరభద్రంవమోత్కూరి ప్రభాకర్ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క కట్ట అమ్మాజీ అలవాల కృష్ణ నరసింహమూర్తివకాళ్ళ కృష్ణచతోటమల్ల విజయరావు కారంపూడి సాల్మన్ కొప్పుల రాంబాబు కొంగూరు సత్యనారాయణ కొంగూరు శ్యామసుందర్ మేడబత్తిని గోవర్ధన్ చిట్టిమల్ల మురళి మైపా జోగారావు ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆత్మారామచంద్ర స్వామి వారి కళ్యాణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఆత్మరామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దుమ్ముగూడెం గ్రామస్తులు ఆవిష్కరించారు శ్రీ ఆత్మ చంద్ర స్వామి వారి తిరు కల్యాణ్ మహోత్సవం ఏప్రిల్ 21 వ తేదీన నిర్వహిచుట గురించి శ్రీ ఆత్మరామచంద్ర స్వామి వారి ఆలయం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి శేషయ్య ఆధ్వర్యం లో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్థుల తో చర్చించి స్వామి వారి కళ్యాణం ఈ నెల 21 వ తేదీన నిర్వహించుటకు గ్రామస్థుల సహకారం తప్పకుండా ఉండాలని ఇక పై ఆలయం లో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా ప్రజల సహకారం తో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు తిరు కల్యాణ మహోత్సవం ఆహ్వాన శుభ పత్రిక పోస్టర్ ఆవిష్కరణ జరిగింది అర్చకులు, గ్రామస్థుల సమక్షంలో పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది స్వామి వారి కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు దుమ్ముగూడెం గ్రామం తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు శేషయ్య, కృష్ణ మోహన్ అర్చకులు కొంపెల్లి సత్యనారాయణ మూర్తి గ్రామస్థుల దల్లి అప్పల రెడ్డి బర్రీ నర్సింహారావు కెల్లా శేఖర్ చుక్కా గణేష్ రెడ్డి షేక్ హుస్సేన్ అహ్మద్ కర్రి రవీంద్ర కుమార్ కండ్రపుక త్రినాధ్ రెడ్డి పూదోట సూరి బాబు ముక్కర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**- పాల్గొన్న ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**- నూతన విగ్రహ ఏర్పాటుకు హామీ**



**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అరికెళ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మరియు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పట్టణంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు చెంచు చిన్న సుబ్బారావు, నిట్ట రాజు, అశోక్ ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఐక్యతతోనే సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నాయకులు ఈటే రాజేశ్వరరావు, మునాఫ్, గురజాల వెంకటేశ్వర్లు, ముర్ల రమేష్, ముద్దా పిచ్చయ్య, బొలిశెట్టి రంగారావు, భీమపాక పెదరాజు, చాట్ల రవికుమార్,తోకల దుర్గాప్రసాద్, దాసరి శేఖర్, తెల్లం రమణయ్య, తంబళ్ల వెంకటేశ్వరరావు, కల్లూరి జయ బాబు, కోటా కిషోర్ మహారాజ్, రవ్వ బద్రమ్మ, పొడుతూరి ప్రేమ్ సాయి, కుంజ శ్రీను, బాల నర్సా రెడ్డి, ఈమంది నాగేశ్వరరావు, జిందా, లకావత్ వెంకటేశ్వర్లు,ఇసంపల్లి ముత్యం, అడ్వకేట్స్ పడిసిరి శ్రీనివాసరావు, పేరాల నాగరాజు,అంబేద్కర్, ఏర్పుల వెంకన్న, కొప్పుల వెంకట్ మహారాజ్, వలదాసు వెంకట నరసమ్మ, వేల్పుల సూర్య వాణి, గుండె సుహాసిని, పందాల సరిత,అడబాల వెంకటేశ్వర్లు, రత్నం రమాకాంత్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మేధావులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు డిప్యుటీ సీఎం, రెవిన్యూ శాఖ మంత్రుల రాక

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలంలో నేడు రాష్ట్ర డిప్యుటీ సీఎం మల్లుభట్టివిక్రమార్క, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లా పర్యటన ముగించుకొని మధ్యాహ్నం 3.30 గంటలకు భద్రాచలం చేరుకుంటారు. ముందుగా వారు రామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం సబ్‌కలెక్టరు కార్యాలయంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతి సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం అభివృద్ధి పనులు చేపట్టే రామాలయ పరిసరాలను పరిశీలించనున్నారు.

## మహానేత అడుగుజాడల్లో నడుద్దాం..

**- గౌతంపూర్ సర్పంచ్ కళ్యాణి**



**రుద్రంపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అడుగుజాడల్లో అందరు నడవాలని గౌతంపూర్ సర్పంచ్ సపవత్ కళ్యాణి అన్నారు. అల్ ఇండియా ఎస్సి ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కలగాలని, విద్య, వైద్యం, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ రంగాలలో అణగారిన వర్గాలు అభివృద్ధి చెందాలని అంబేద్కర్ ఆశించిన లక్ష్యాలను సాధించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారా భావితరాలకు స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు.

# సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి

- అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ప్రముఖులు
- కార్పొరేటర్ కేకే శ్రీను ఆధ్వర్యంలో అన్నదానం
- ముఖ్య అతిథిగా హాజరైన కాపు సీతాలక్ష్మి





పోలీసులు, అధికారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్పొరేటర్ కేకే శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, సూరజ్, అశోక్, అనుదీప్, శ్రీధర్, లడ్డు, రాజేష్, నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , జీఎం దామోదర్ హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలకు వివరించారు. రాజ్యాంగ రచనకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని 1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ ప్రతాప్, 3టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కొత్తగూడెం పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి సమన్వయమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి పొంగులేటి

**కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ సంక్షేమం , అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా పాఠశాలలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల విద్యార్థులకు సమాన విద్యావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్య పేదలకు అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో ప్రజలకు మద్దతు అందిస్తున్నదన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పెంపు, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న 5 యంగ్ ఇండియా పాఠశాలలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఈ పాఠశాలలు 2,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విద్యా రంగంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు



సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుందర, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు,మిషన్ భగీరథ ఇఇ లు పుష్పవతి, వాణిశ్రీ, తహసీల్దార్లు బ్రహ్మేశ్వర్ రావు, కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, జిల్లా నాయకులు పసుమర్తి చందర్రావు,మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, చెన్నూరు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, దేవరపు నాగమణి, తదితర సర్పంచులు ముఖ్య నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త నిరసనలు

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి**



**పెనుబల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రైతులు, వ్యవసాయ కార్మికులు పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మండల కార్యాలయాలు ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 23న నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. మంగళవారం వి ఎం బంజర సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు నల్లమల ప్రతాప్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేని ముఖ్యమంత్రి కేరళ లో ప్రజలకు జరుగుతున్న అభివృద్ధిపై ఆ ప్రభుత్వం పై ఎన్నికల పర్యటనలో అక్కడ ప్రభుత్వ పై అసత్య ఆరోపణలు చేయడం ముఖ్యమంత్రి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. దేశంలో పేదల అభివృద్ధి గురించి సంక్షేమం గురించి ఆలోచించి అమలు చేసే ఏకైక రాష్ట్రం కేరళనేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిపిఎం పోరాడి సాధించిన అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ, కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని, కేంద్ర ప్రభుత్వ కొట్టాలని తిప్పికొట్టేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ కార్యకర్తలు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చెమట విశ్వనాథం, తడకమళ్ళ చిరంజీవి, ఖండే సత్యం, మిట్టపల్లి నాగమణి, చలమాల నరసింహారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రాణమే ప్రాధాన్యం.. నిబంధనలు పాటిస్తేనే సురక్షితం..

**- అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం**

**ములకలపల్లి , ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**




గమ్యం చేరుకోవడం కంటే ప్రాణం ఎంతో విలువైనదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ తెలిపారు. మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జగన్నాథపురం ప్రధాన కూడలిలో "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ, వేగం కోసం నిబంధనలు అతిక్రమించడం అనేక కుటుంబాలను దుర్భర పరిస్థితుల్లోకి నెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు అని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జలగం మాధవి, వార్డు సభ్యులు పిడియాల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై ప్రతిజ్ఞ



**చంద్రుగొండ ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు చంద్రుగొండ, మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం చంద్రగొండ ఇందిరాగాంధీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో మండల ప్రజలు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ కుల సంఘాలు, పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రెండు మండలాల్లోని 24 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసిలు కొనగండ్ల వెంకటరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా దిశ కమిటీ సభ్యులు బొర్రా సురేష్, వివిధ పార్టీల నాయకులు దారా వెంకటేశ్వరరావు, నల్లమోతు రఘుపతిరావు, వారాధి సత్యనారాయణ, చావలమడుగు వెంకటేశ్వర్లు, పాలడుగు తిరుపతి, చిన్నంశెట్టి మహేష్, రెడ్డిపోగు సురేష్, ఎండి షాబీర్, కడియాల పుల్లయ్య, సిఆర్పి సేవియా, అన్వర్, వీరన్న, కుక్కముడి చిన్నలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి: కామేష్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా విద్యను ఆయుధంగా మలుచుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేథావి అయ్యారని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి, పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నతనం నుంచి సామాజిక వివక్షను ఎదుర్కొన్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకున్నారన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లిఖార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,చెనిగరపు నిరంజన్ కుమార్,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నిట్ట నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆలోచనా విధానంతోనే సమానత్వం సాధ్యం

**- దేశ పురోభివృద్ధికి ప్రజాస్వామ్య పరిరక్షించబడాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ గణేష్**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

అంబేద్కర్ చూపిన మార్గంలో నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీసు సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై తొలుత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప మహనీయుడు భీమ్ అని కొనియాడారు. కుల వివక్ష లేని భారతదేశాన్ని నిర్మించాలన్నదే ఆయన ప్రధాన లక్ష్యమని, అంబేద్కర్ ఆలోచనా



విధానంతోనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ నేటి యువత బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఉద్బోధించారు. అదే విధంగా సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, గనిగళ్ల వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, కె రత్నకుమారి, నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, గుమ్మడిల్లి దుర్గయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కె ధర్మరాజు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

**- నియోజకవర్గానికి రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరు**

కొత్తగూడెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



నియోజకవర్గ పరిధిలోని మొక్కజొన్న రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్, చుంచుపల్లి పరిసర ప్రాంతాలతో పాటు పాల్వంచ పరిసర గ్రామాల రైతులకు అందుబాటులో ఉండేలా కొత్తగూడెం నియోజకవర్గానికి రెండు కొత్త మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి కేంద్రాలను కేటాయించిందని తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట కోత దశకు వచ్చిన నేపథ్యంలో అధికారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. మంజూరైన ఈ కేంద్రాల పట్ల నియోజకవర్గ రైతాంగం, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## పాల్వంచలో ఆర్టిజన్ కార్మికుల నిరసన ర్యాలీ

పాల్వంచ టౌన్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్)లో ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి ఆరు రోజులకు చేరుకుంది.ఆర్టిజన్ల సమాన హక్కుల సాధన లక్ష్యంగా ప్రారంభమైన ఈ సమ్మెకు జేఏసీ యూనియన్ల మద్దతు లభించింది. కార్మికులు శాంతియుత మార్గంలో తమ హక్కుల సాధన కోసం నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.బుధవారం జరగాల్సిన జేఏసీ నాయకులతో చర్చలు నిర్వహించకపోవడంతో, మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్మికులు తమ ఆవేదనను ర్యాలీ రూపంలో వ్యక్తం చేశారు.కేటీపీఎస్ ఆసుపత్రి నుండి పాల్వంచ మెయిన్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ముందుకు సాగిన కార్మికులు,రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని,



తమపై వివక్ష చూపకుండా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. "మేమేమైనా అంటరానివారమా?" అంటూ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ర్యాలీ కారణంగా కొంతసేపు పట్టణ ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు.

## అంబేద్కర్ వల్లే నేడు అన్ని రంగాల్లో సమానత్వాన్ని పొందుతున్నాం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:




అంబేద్కర్ రాసిన రాజ్యాంగ వల్లే నేడు అన్ని రంగాల్లో సమానత్వాన్ని పొందుతున్నామని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత అని మాజీ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. రామవరం అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు జై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అదే విదంగా సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకకు ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. రాజ్యాంగం వల్లే అన్ని రంగాల్లో నేడు మహిళలు కూడా రాణిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం వల్ల ప్రజాప్రతినిధులుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ముందంజలో ఉన్నారని అన్నారు. తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు రామవరం పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహణ

పాల్వంచ టౌన్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పాల్వంచలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంబేద్కర్ ఆశయాలు,సమానత్వం, సామాజిక న్యాయం గురించి ప్రసంగాలు నిర్వహించారు.ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన



హక్కులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు.రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

పాల్వంచ టౌన్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:

పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామ ప్రజలు, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అంబేద్కర్ అందరివాడు అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి చిహ్నం అయిన భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, సీరపు సుగుణ, దున్నపోతుల మణి, బాలు నాయక్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, చింతా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మనుస్మృతిని దహనం చేసిన చరిత్ర అంబేద్కర్

## - డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల



**బోనకల్, ప్రభాతవార్త:** హిందూ మతంలో వర్ణ వ్యవస్థను సృష్టించి కులాలతో విభజన చేసి దళితులను అంటరానివాళ్లను చేసిన మనుస్మృతిని తొలిసారి దహన చేసిన చరిత్ర అంబేద్కర్దేనని డిహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మంగళవారం కలకోట, రాయన్నపేట గ్రామాల్లో సిపిఐ, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆనందరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యంగల మాట్లాడుతూ హిందూ సమాజంలో అసమానతలకు కారణమైన మనుస్మృతిని 1927 డిసెంబర్ 25వ తేదిన మహారాష్ట్రలోని మెహెడ్ పట్టణంలో తొలిసారి దహనం చేశారన్నారు. ఆనాటి నుండి భారత దేశ వ్యాప్తంగా మనుస్మృతిని దహనం చేయడం జరుగుతుందన్నారు. ఇది జరిగి దాదాపు 100 సంవత్సరాలు కావాస్తున్న దళితులను ఇంకా అంటరానివారిగా పరిగణించడం దారుణమైన విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు, రాజ్యాంగం ప్రత్యేక హక్కులు వివిధ ప్రభుత్వాలు తీసుకువచ్చిన పథకాలు ఇంకా ఈ అణగారిన వర్గాలకు అందకపోవడం దురదృష్టకరమన్నారు. 2026 లో దళితులను దేవాలయాల్లోకి రానివ్వకపోవడం, కుల పేరుతో దూషించడం వంటివి చూస్తుంటే రాజ్యాంగం సరిగ్గా అమలుకావడం లేదనేమోనన్న అనుమానం వస్తుందన్నారు. అంబేద్కర్ వర్ధంతి, జయంతి వచ్చినప్పుడు నాయకులు దండలు వేసి, దండాలు పెట్టి వెళ్తున్నారని, ఓట్లు సమయంలో అంబేద్కర్ పోటోలు పెట్టుకొని ఆయన ఆశయాలు కొనసాగిస్తామని ఉపన్యాసాలు చెబుతున్నారే తప్ప నిజ జీవితంలో అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, నాయకులు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి మనసా, వచా, కర్మణా త్రికరణ శుద్ధితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యవర్గ సభ్యులు ఏలూరి పూర్ణచంద్రరావు, బొమ్మినేని కొండలరావు, నాగేశ్వరావు, మాతంగి శ్రీనివాసరావు, తోటపల్లి ఆనందరావు, యంగల యేసు, తోటపల్లి సునీత, యంగల కృష్ణవేణి, యంగల వెంకటమ్మ, యంగల పెద్దరమేష్, మరీదు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశ కిరణం...

## - మనుస్మృతిని దహనం చేసిన చరిత్ర మరువలేనిది...

## - ఘనంగా అంబేద్కర్ 135 జయంతి వేడుకలు...



చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 14:

అణ గారిన వర్గాల ఆశకిరణము డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శెట్టిపోగు నాగరాజు పేర్కొన్నారు మండలంలో 26 గ్రామాలలో అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు ఊరు వాడవాడలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ ఖ్యాతిని వివరించారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ హిందూ మతంలో వర్ణ వ్యవస్థను సృష్టించి కులాలతో విభజన చేసి దళితులను అంటరానివాళ్లను చేసిన మనుస్మృతిని తొలిసారి దహన చేసిన చరిత్ర అంబేద్కర్దేనని ఆయన కొనియాడారు భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు హిందూ సమాజంలో అసమానతలకు కారణమైన మనుస్మృతిని 1927 డిసెంబర్ 25వ తేదిన మహారాష్ట్రలోని మెహెడ్ పట్టణంలో తొలిసారి దహనం చేశారన్నారు. ఆనాటి నుండి భారత దేశ వ్యాప్తంగా మనుస్మృతిని దహనం చేయడం జరుగుతుందన్నారు ఇది జరిగి దాదాపు 100 సంవత్సరాలు కావాస్తున్న దళితులను ఇంకా అంటరానివారిగా పరిగణించడం దారుణమైన విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు, రాజ్యాంగం ప్రత్యేక హక్కులు వివిధ ప్రభుత్వాలు తీసుకువచ్చిన పథకాలు ఇంకా ఈ అణగారిన వర్గాలకు అందకపోవడం దురదృష్టకరమన్నారు. 2026 లో దళితులను దేవాలయాల్లోకి రానివ్వకపోవడం, కుల పేరుతో దూషించడం వంటివి చూస్తుంటే రాజ్యాంగం సరిగ్గా అమలుకావడం లేదనేమోనన్న అనుమానం వస్తుందన్నారు. అంబేద్కర్ వర్ధంతి, జయంతి వచ్చినప్పుడు నాయకులు దండలు వేసి, దండాలు పెట్టి వెళ్తున్నారని, ఓట్లు సమయంలో అంబేద్కర్ పోటోలు పెట్టుకొని ఆయన ఆశయాలు కొనసాగిస్తామని ఉపన్యాసాలు చెబుతున్నారే తప్ప నిజ జీవితంలో అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, నాయకులు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి మనసా, వచా, కర్మణా త్రికరణ శుద్ధితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు ఆయా గ్రామాల తాజా,మాజీ సర్పంచ్ లు చాట్ల సురేష్ చాపలమడుగు వీరబాబు పరిశుద్ధ రావు చాట్ల భగవాన్ బిజెపి మండల అధ్యక్షులు కొండ గోపి నాయకులు కొరుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రాజ్యాంగంతో మార్గదర్శకం చూపిన అంబేద్కర్: జడ్జి

## - ఘనంగా బాబా సాహెబ్ జయంతి వేడుకలు

మధిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారతదేశానికి రాజ్యాంగం రూపకల్పన చేసి మార్గదర్శకత్వాన్ని చూపిన మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జడ్జి దీప్తి వేముల అన్నారు మంగళవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలను కోర్టు హాల్ లో నిర్వహించారు. సందర్భంగా న్యాయవాదులు సిబ్బంది రామక్షంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి ఆమె మాట్లాడుతూ భారతదేశానికి పరాయి పాలన నుండి విముక్తి కల్పించడంలో ఎంతోమంది త్యాగధనులు వారి ప్రాణత్యాగం చేశారని అన్నారు సర్వమతాలకు పుణ్య దేశంగా ఉన్న మన దేశంలో భవిష్యత్తు మానవాళికి పేద బడుగు బలహీన వర్గాలకు సామాజికపరంగా ఆర్థిక రాజకీయాల పరంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో సముచిత స్థానం దక్కేల ఒక మార్గ నిర్దేశకమైన రాజ్యాంగాన్ని మనకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య విలువలను వ్యక్తి స్వేచ్ఛను కల్పించిన ఘనత మన రాజ్యాంగానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు చావలి రామరాజు న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

## - ఘనంగా జయంతి వేడుకలు

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో వివిధ విభాగాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ డిపోలో మేనేజర్ రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టౌన్ సిఐ దోమల రమేష్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, పట్టణ రూరల్ సర్కిల్ కార్యాలయాల్లో సిఐలు దోమల రమేష్ డి మధు లు అంబేద్కర్ చిత్రపటానికి అర్పించారు. యుటిఎఫ్ పి ఆర్ టి యు యూనియన్ల ఆధ్వర్యంలో బిజెపి సిపిఐ సిపిఎం తెలుగుదేశం పార్టీ జనసేన టిఆర్ఎస్ పార్టీలో ఆధ్వర్యంలో ఆయా పార్టీ కార్యాలయాల్లో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు అంబేద్కర్ నివాళులర్పించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందించడంతోపాటు త్యాగధనుల స్ఫూర్తితో లిఖించబడిన రాజ్యాంగాన్ని కల్పించిన హక్కులను బాధ్యతలను ప్రతి ఒక్క పౌరుడు అమలు చేసినప్పుడే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అన్నారు.

# మధిర రూరల్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమం

మధిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, మంగళవారం మధిర రూరల్ మండలం మాటూరు గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధిర రూరల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ డి. మధు , ఎస్సై లక్షీ ్మ భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో వివరించారు.




# ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు..

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 14:




రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హాట్‌స్పాట్లను గుర్తించి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందనీ ఎస్సై వీరేందర్ తెలిపారు. ఖమ్మం బోనకల్ రహదారిపై వెళ్లే వాహనాల వేగాన్ని నియత్రించేందుకు పందిళ్లపల్లి, రామకిష్టపురం వద్ద ప్రమాద సూచిక బోర్డు లను ఏర్పాటు చేశారు. ఇటీవల రోడ్లు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించిన ఎస్సై "అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష ్యంతో చేపట్టినఖిఅరైవ్ అలైవ్ఖి భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షి తంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని అవగాహన కల్పించరు ఇతర శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నామ ని పేర్కొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత ఇంటికి చేరుకున్న వ్యక్తి

## - చిన్నతనంలో ఇంటి నుండి వెళ్లిపోయిన అక్బర్

## - ఫేస్బుక్‌తో కుటుంబం వద్దకు

మధిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



చిన్నతనంలో తల్లిదండ్రులు మందలించారు అన్న క్షణికావేశంలో ఇంటి నుండి బయటకు వచ్చి గుర్తు తెలియని రైలు ఎక్కి వెళ్లిపోయిన బాలుడు 25 ఏళ్ల తర్వాత భార్య పిల్లలతో కలిసి ఇల్లు చేరిన సంఘటన మధిర మండలం ఖమ్మంపాడు లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ కుమారుడైన అక్బర్(37) తల్లిదండ్రులు మందలించారని తన 13వ ఏట గ్రామం నుండి వెళ్లిపోయాడు. గుర్తుతెలియని రైలు ఎక్కిన ఇతను బొంబాయి కి చేరుకొని అక్కడ నుండి పూణేకు వెళ్లి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించాడు. స్థానికంగా ఉన్న మహిళను వివాహం చేసుకున్న ఇతను నలుగురు పిల్లల తండ్రిగా ఉన్నాడు. కాగా ఇటీవల కాలంలో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఫేస్బుక్ లో ఖమ్మంపాడు గ్రామం కు చెందిన చిన్ననాటి మిత్రులు వారి అనుభవాలను షేర్ చేసుకోవడంతో వాటిని గుర్తించిన ఇతను తన కుటుంబ సభ్యుల సమాచారం తెలుసుకున్నాడు. భార్య పిల్లలతో సహా ఖమ్మం పాడుకు చేరుకున్న అతను తన కుటుంబ సభ్యులను కలుసుకొని భావోద్వేగానికి లోనయ్యాడు. ఇదే క్రమంలో పాతికేళ్ల క్రితం దూరమైన వాడు తిరిగి రావడంతో ఆ కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసింది. అక్బర్ వచ్చాడన్న సమాచారంతో గ్రామంలో నాటి మిత్రులు సహచరులు స్థానికులు పెద్ద ఎత్తున అతని వద్దకు చేరుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అయితే తన తల్లి చనిపోయారని తెలుసుకున్న అక్బర్ కన్నీటి పర్యంతమయ్యాడు. కాలం మనుషుల మధ్య దూరాన్ని చేసినప్పటికీ రక్తసంబంధం అనేది ఎప్పటికైనా కలుపుతుందన్న నానుడిని నిజం చేస్తూ అక్బర్ తన కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడం గ్రామంలో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**- సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం: ఎస్పీ రోహిత్ రాజు**

**- జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు...**

కొత్తగూడెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:







అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని,"ఒక వ్యక్తి - ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు . కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు .జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కోకన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారత రాజ్యంగా నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు 6వ బెటాలియన్ చాతకొండ నందు బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హెచ్.అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను నెలకొల్పేందుకు చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, ప్రతి పౌరుడు ఆ రాజ్యాంగాన్ని గౌరవించి ఆచరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు అలాగే పోలీస్ సిబ్బంది తమ విధులను నిర్వర్తించే సమయంలో అంబేద్కర్ ఆలోచనలు, సూత్రాలను అనుసరించి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ, అందరికీ సమాన సేవలు అందించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ కె.శంకర్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, బెటాలియన్ సిబ్బంది అందరూ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## సింగరేణిలో భారత రాజ్యాంగ నిర్మాత ఘన నివాళి...

**- పాల్గొన్న డైరెక్టర్లు తిరుమల రావు, వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు సింగరేణి డైరెక్టర్ (ఈ ఎం) ఎం.తిరుమల రావు, డైరక్టర్ (పి పి) కే. వెంకటేశ్వర్లు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు 135వ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిఆర్ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని, అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు, దేశ సమైఖ్యతను ఆకాంక్షి ంచిన మహనీయుడని కొనియాడారు. గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రతినిది కే.కమలాకర్, కార్పొరేట్ ఎస్‌టి లైసన్ ఆఫీసర్ కే.హాతిరామ్, సింగరేణి ఎస్‌సి /ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సింగరేణి ఎస్‌సి /ఎస్‌టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ గంగారపు లింగ మూర్తి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బి.కృష్ణ మూర్తి , డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, సివిల్, పర్సనల్, ఈ ఎం, సెక్యూరిటీ, ఇతర అధికారులు, ఎస్సి ఎస్టి సంఘ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మండలంలో అంబేద్కర్ జయంతి...

చుంచుపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



చుంచుపల్లి మండలం బాబూక్యాంప్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంబేద్కర్ బొమ్మ దగ్గర ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమంలో విద్యానగర్ గ్రామపంచాయతి సర్పంచ్ శాంతి శ్రీ ప్రసాద్ పాల్గొని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి విద్యానగర్ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి, సిపిఐ నాయకులు భాగం మాధవరావు, ప్రసాద్, కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ బాబ్జి, విద్యానగర్ వార్డ్ సభ్యులు జక్రయ్య, కృష్ణమూర్తి,భాగం నాగమణి పాల్గొన్నారు.

## ఏరియాలో ఘనంగా అంబేద్కర్ జయంతి

రుద్రంపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా లో భారత రాజ్యాంగ శిల్పి, మహనీయ నాయకుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలోని రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలో మంగళవారం జరిగిన వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం సాధనలో అగ్రగామిగా నిలిచారని తెలిపారు. సమానత్వం, విద్య, హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం . వెంకటేశ్వరరావు, కె. సూర్యనారాయణ రాజు (ఏరియా ఇంజినీర్), బి. అనంత రామయ్య (అడిషనల్ మేనేజర్, బీసీ ఓబీసీ ఉద్యోగుల సంఘం), పీవి.కే. 5 మేనేజర్ శ్యామ్ ప్రసాద్, కలవల చంద్రశేఖర్ (ఎస్సీ ఉద్యోగుల లైజన్ ఆఫీసర్), భుక్య రామదాస్ (ఎస్టీ ఉద్యోగుల లైజన్ ఆఫీసర్), అధికారులు అజ్మీరా శ్రీనివాస్, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఎం.డి. రజాక్ (వైస్ ప్రెసిడెంట్, ఐఎన్టీయూసీ), ఏ. ఉపేందర్ బాబు (జనరల్ సెక్రటరీ), అంతోటి నాగేశ్వరరావు (జనరల్ సెక్రటరీ, ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం), సిహెచ్ నాగరాజు, బి. వెంకట స్వామి (ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం), బి. సాయి పవన్ (ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం), సాకినాల సమ్మయ్య (బీసీ ఓబీసీ ఉద్యోగుల సంఘం), పొనగంటి అంకూష్ (ఎస్సీ సంక్షేమ సంఘం), తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, సంఘ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- సోషల్ మీడియాలో నెగటివిటీపై అప్రమత్తంగా ఉండాలి
- రాజ్యాంగ విలువల పరిరక్షణతోనే దేశ స్థిరత్వం
- నినాదాలతో కాదు, అమలుతోనే మార్పు సాధ్యం
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



**ఖమ్మం ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకమని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన దారి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి అపారమని, సమాజంలో ప్రతి వ్యక్తి వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా విస్తృతి పెరిగిన నేపథ్యంలో వ్యక్తులపై, అంబేద్కర్ వంటి మహనీయులపై కూడా నెగటివ్ ప్రచారం జరుగుతున్నది దురదృష్టకరమని అన్నారు. అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రచించలేదు కానీ డ్రాఫ్టింగ్ కమిటీకి అధ్యక్షుడిగా కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్య సమర కాలం నుంచే దేశం స్వాతంత్రం తర్వాత ఎలా ముందుకు సాగాలి, సామాజిక, ఆర్థిక సమానత్వం ఎలా సాధించాలి అనే అంశాలపై విస్తృత చర్చలు జరిగాయని, వాటిలో అంబేద్కర్ పాల్గొని ప్రజాస్వామ్య పాలనకు దారి చూపారని అన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక కర్తవ్యాలను కూడా అందించిన అంబేద్కర్ దూరదృష్టిని కొనియాడారు. రాజ్యాంగ విలువలను పరిరక్షి ంచగలిగితేనే దేశం నిలదొక్కుకుంటుందని పేర్కొన్నారు. రాజ్యాంగం క్లిష్టమైన అంశం కావడంతో మేధావులు దానిని సులభ భాషలో ప్రజలకు అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. బోధించు – సమీకరించు – పోరాడు అనే అంబేద్కర్ నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ సాధికారత కొంత వరకు సాధ్యమవడం రాజ్యాంగ ఫలితమేనని, అయితే ఆర్థిక అసమానతలు తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. నినాదాలతో కాదు, అమలు తోనే మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అంబేద్కర్ ప్రతిపాదించిన "భిన్నత్వంలో ఏకత్వం" భావనను భారతదేశం అనుసరిస్తోందని, ఆయనపై అనేక గ్రంథాలు అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా గ్రామాల్లో వర్గాల వారీగా వేర్వేరు కాలనీలు ఉండటం సముచితం కాదని, దీనిపై సమాజం పునరాలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, జయంతోత్సవ కమిటీ కన్వీనర్ లు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, లింగాల రవికుమార్, అధ్యక్షులు తూరుగొంటి అంజయ్య, కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముదుసు జాకబ్ ప్రతాప్, జముళ్ళమూడి దాస్ మహారాజ్, మోట పోతుల బాబురావు, నందిపాటి మనోహర్, గుండ్ల రవికుమార్, కొరిపల్లి శ్రీనివాస్, కో కన్వీనర్స్, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ఆర్కిటెక్చర్, న్యూరో సర్జన్, డాక్టర్లు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సమానత్వం సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి
- ప్రజల హక్కులు, బాధ్యతలకు బలమైన పునాది
- సమానత్వం, స్వేచ్ఛ, అంబేద్కర్ చూపిన మార్గం
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్

**ఖమ్మం ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా. బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షి ంచేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అనే మహోన్నత విలువలను భారత రాజ్యాంగంలో ప్రతిష్టించి అణగారిన వర్గాల విముక్తికై జీవితాంతం పోరాడిన మహా మేధావి అని, ఆయన చూపిన మార్గం న్యాయబద్ధమైన సమాజ నిర్మాణానికి శాశ్వత దిక్సూచి అని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం, సామాజిక న్యాయం సాకారం చేయడం, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడం మనందరి ప్రథమకర్తవ్యం అనీ, వివక్షత లేని సమాజం కోసం మనమంతా కట్టుదిట్టంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన డిప్యూటీ సీఎంభట్టి

**ఖమ్మం ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం జడ్పీ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

# హార్వెస్ట్‌లో ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని హార్వెస్ట్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహామేధావి అంబేద్కర్ కృషిని స్మరిస్తూ, కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి. రవిమారుత్ మాట్లాడుతూ.. అంబేద్కర్ సమానత్వం, విద్య మరియు న్యాయం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, వారి ఆశయాలను అనుసరించి, మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఆర్థికాంశాలమీద సమగ్రమైన అవగాహనతో "ది ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ" అనే పుస్తకంలో అనేకానేక అంశాలను తెలియజేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన సేవలపై ప్రసంగాలను స్మరించుకోవడం సముచితం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:** ఏప్రిల్, మే నెలల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వీటి నివారణకై మండలంలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తతతో వ్యవహరించాలని మండల కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయ అధికారులు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ఒక నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాసిన కారణంగా వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారోత్సవాలతో ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై చైతన్యం పెంచడం ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలియజేయడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు . చిన్న జాగ్రత్తలతో పెద్ద అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చని, గ్రామాల్లోని ప్రజలు తమ గృహాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా, గ్యాస్ లీకేజీని అరికట్టటం వంటి తగు జాగ్రత్తలతో వ్యవహరించడంతో ప్రమాదాలు జరగకుండా నివారించే అవకాశం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 కి చరవాణితో సమాచారం అందిస్తే వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది స్పందించి ప్రమాద తీవ్రతను తగ్గించి, ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కాపాడే వీలు ఉంటుందని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది వెంకటాద్రి, చందు, రామానాయుడు, ఉదయ్ తేజ పాల్గొన్నారు.




## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మొక్క నాటిన ఎంపీడీవో

**– మహనేత ఆశయాలకు కట్టుబడి పచ్చని భవిష్యత్తు వైపు అడుగు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణకు సంకల్పబద్ధతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టే దిశగా ముందుకు సాగాలని సందేశం ఇచ్చింది. "సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలి" అనే అంబేద్కర్ సిద్ధాంతాలను పాటించడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో ముత్యాలరావు పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాకుండా, దళితుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడు. ఆయన జీవితంలో ఎన్నో విజయాలు సాధించి, భారతదేశానికి శాశ్వత మార్గదర్శకత్వాన్ని అందించారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో యూడీసీ పద్మావతి, కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పినపాక ఏజెన్సీలోని ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**– ముఖ్యమంత్రిని కలిసిన పినపాక ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:** పినపాక ఏజెన్సీ లోని ఆదివాసీ గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మంత్రి సీతక్క సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు మంగళవారం తెలిపారు. తొలుత మంత్రి సీతక్క సారథ్యంలో ముఖ్యమంత్రితో భేటీ అయిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పినపాక ఏజెన్సీ లో పోడు భూముల పట్టాలు, మౌలిక వసతుల కల్పనపై చర్చించినట్లు తెలిపారు. ఆదివాసీ గిరిజన ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆయా ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నట్లు, ఈ మేరకు పలు కీలక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ప్రధానంగా అటవీ ప్రాంతాల్లో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నప్పటికీ గతంలో పోడు భూములకు పట్టాలు రాని పాత పోడు రైతులకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి నివారణకు, వర్షాకాలంలో వృథాగా పోయే నీటిని నిల్వ చేసి సాగు, తాగు నీటి అవసరాలు తీర్చేందుకు అనువైన ప్రదేశాల్లో చెక్ డ్యామ్‌లు నిర్మించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో మారుమూల గ్రామాలకు సరైన రహదారులు, బ్రిడ్జిలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ (ఫారెస్ట్) నుండి ఎదురవుతున్న అనుమతుల జాప్యాన్ని నివారించి, పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, గిరిజన రైతులు సాగుచేసుకుంటున్న భూములకు బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వడంతో పాటు, వెంటనే విద్యుత్ సదుపాయం కల్పించాలని, గిరిజన అభివృద్ధికి ప్రాణాధారమైన ఐటీడీఏలను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయాలని, గిరిజన ప్రాంతాలకు ఇందిరమ్మ ఇళ్ల కోటాను మరింత పెంచి, నిరుపేదలైన ఆదివాసీ కుటుంబాలకు భద్రమైన నివాసం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని స్పష్టమైన హామీ ఇచ్చారని, సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:**



అంబేద్కర్ జయంతి సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించి అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్, మాల జన సమితి మరియు పలు కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విస్తృతంగా ప్రజలు హాజరయ్యారు. ముందుగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువత, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. అనంతరం మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఉన్న బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బి.ఆర్.ఎస్ మాజీ మండల అధ్యక్షులు కృష్ణార్జున్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. యువత అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలని, సమాజంలో మార్పు కోసం ఐక్యంగా ముందుకు రావాలని నాయకులు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అశ్వాపురం నడిబొడ్డున ఏర్పాటైన ఈ విగ్రహం సామాజిక చైతన్యానికి, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష



**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గలఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతి కార్యదర్శులతో మంగళవారం ఎంపీడీవో వెంకటేశ్వరావు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సి న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల వారీగా అవసరాల గుర్తింపు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధం, రహదారులు, విద్యుత్, విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వేగంగా పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, లోపాలు లేకుండా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆచరించాలి

**– మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, డీఎస్పీవి రవీంద్రారెడ్డిలు**

**– మణుగూరు పట్టణంలో భారీ ర్యాలీ, మానవహారం**





**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాతగా భారతదేశానికి దారి చూపిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆచరించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి అన్నారు. మణుగూరులో మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా జీఎం జెండాను ఆవిష్కరించగా, డీఎస్పీ గజమాలతో అంబేద్కర్ ను అలంకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు నేడు సమానత్వంతో అన్నిరకాల హక్కులను చట్టబద్ధంగా పొందగలుగుతున్నారంటే కేవలం అంబేద్కర్ కృషి ఫలితమే అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక విగ్రహాలు కలిగిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం సురక్ష బస్టాండ్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎస్వోటూ జీ ఎం శ్రీనివాస చారి, డీ జీ ఎం (పర్సనల్) ఎస్ రమేష్, సీఐ నాగబాబు, ఎస్సైలు నగేష్, శ్రావణ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, అంబేద్కర్ సేవా సమితి ప్రతినిధులు మయ్యా శ్రీనివాస్, వేర్పుల రవి, దామల్ల వెంకన్న, కిరణ్, మాలమహానాడు అధ్యక్షుడు వేర్పుల నరేష్, కార్యదర్శి బూర్గుల సతీష్, గౌరవాధ్యక్షుడు మద్దెల భద్రయ్య, వేర్పుల సురేష్, బూర్గుల సంజీవరావు వేమూరి రవి, తోటా ప్రసాద్ అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కార్మిక యూనియన్ల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- టీయూసిఐ డిమాండ్**




**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సుమారు 19 వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, సమ్మెను విరమింప చేయాలని టీయూసిఐ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి, ఆవుల అశోక్, ఏ వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లందులోని చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన భవనంలో నిర్వహించిన టీయూసిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఏడు రోజులుగా కొనసాగుతున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ, వారికి ఏపీఎస్ఈబి ప్రమాణాల ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదని, సర్వీస్ రూల్స్ కూడా లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. 24 గంటలు ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తోందని ఆరోపించారు. ఒకే సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు వేర్వేరు వేతనాలు ఇవ్వడం అన్యాయం అని, ఇది అసమానతలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అలాగే, కార్మికుల విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు ఇవ్వకుండా, గత ప్రభుత్వం రెగ్యులరైజేషన్ హామీ ఇచ్చి మాట తప్పిందని గుర్తు చేశారు. జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, జిల్లా అధ్యక్షుడు సీవై పుల్లయ్య, ఆర్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మరిచిందని విమర్శించారు. కార్మికులు తమ హక్కులు సాధించుకునే వరకు పోరాటం కొనసాగించాలని, టీయూసిఐ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు. పాల్వంచలో సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతుగా వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా నాయకులు లాల్మియా, కోయ శ్రీనివాస్, రేస్ బోస్, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, బొల్లి రవి, శ్రీరామోజి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇల్లందులో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నిజంగా కొనసాగిస్తున్నది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం, ఆయన సంచరించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేయడం, ఆయన జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించడం ఇవి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే చేసిన కార్యక్రమాలని పేర్కొన్నారు. ఇప్పటికీ అంబేద్కర్ ఆశించిన విధానాలు, సూత్రాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తూ "సబ్ కా సాత్, సబ్ కా వికాస్" లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు నాళ్ళ సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపి కృష్ణ, ఇల్లందు మండల అధ్యక్షుడు బట్టు రమేష్, యువమోర్చ నాయకులు రేవల్ల సందీప్, బబ్లూ, రజత్ కోరి, ప్రశాంత్, శివం, పవన్, సతీష్, అజయ్ పాసి, శ్రీకాంత్ పాసి, మధు, గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జెకె కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం వి.కృష్ణయ్య, ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్ననాటి నుంచే అంటరానితనాన్ని ఎదుర్కొంటూ దళితుల హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని తెలిపారు. రాజ్యాంగ శిల్పిగా, స్వతంత్ర భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆర్థికవేత్తగా దేశానికి అపార సేవలు అందించారని పేర్కొన్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య సాధించి అరుదైన గౌరవం పొందిన ఆయన న్యాయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో విశేష కృషి చేశారని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యరూపకాలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా జెకె ఓసి, కేవైసి, వర్క్ షాప్, హాస్పిటల్, ఎస్ఎన్‌టిసి విభాగాల్లో కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రామస్వామి, జెకె పిఓ జాకీర్ హుస్సేన్, కేఓసిపిఓ గోవిందరావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజీఎం (సివిల్) రవికుమార్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, మేనేజర్ శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, భద్రత ప్రతినిధి నజీర్ అహ్మద్, సంఘాల నాయకులు మెహబూబ్, యు.బ్రహ్మం, కే శ్రీనివాస్, యాదగిరి, బి.ప్రభాకర్, బి.రామారావు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక యోధులకు వాసవి క్లబ్ ఘన సత్కారం



**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** అగ్నిమాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్ ఇల్లందు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందికి సత్కారం నిర్వహించారు. పట్టణాన్ని అహర్నిశలు కాపాడుతున్న సిబ్బందిని శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. ఫైర్ స్టేషన్ అధికారి యం. నవీన్, సిబ్బంది టి. నాగరాజు, జి. మల్సూర, కే. శ్రీనివాసరావు, బి. అఖిల్, హోమ్ గార్డ్ బి. నర్సన్‌లను గౌరవించారు. కార్యక్రమానికి వాసవి క్లబ్ అధ్యక్షుడు కటకం సత్యేంద్ర కుమార్, వనిత విభాగం అధ్యక్షురాలు కటకం అలేఖ్య అధ్యక్షత వహించారు. జిల్లా, మండల స్థాయి నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతూ తమ సేవలను గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. వాసవి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు అమూల్యమని కొనియాడారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అవగాహన పోస్టర్లు ప్రదర్శించారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## గ్రంథాలయం ఆవరణలో అంబేద్కర్ జయంతి

**టేకులపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడ బాలునాయక్ ఉప సర్పంచ్ పాల్గొని ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారి కోసం చాలా కృషి చేసి రాజ్యాంగం రచించారని అంటరానితనం.. కుల నిర్మూలన కోసం చాలా శ్రమించాడు.. గ్రంథాలయంలో చదివి ఉన్న స్థాయికి చేరుకొని భారత రాజ్యాంగాన్ని రచించినాడు... అంతటి గొప్ప వ్యక్తిని గ్రంథాలయంలో పుట్టినరోజు జరుపుకోవడం సంతోషాన్ని కలిగించిందని ఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు నాగన్న తదితరులు పాల్గొన్నారు

## బడుగు బల హిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బడుగు బల హిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని టి ఎన్ టి యు సి అధ్యక్షులు కనక మేడల హరి ప్రసాద్, జనరల్ సెక్రటరీ గాదె రామకోటి రెడ్డి,లు అన్నారు. మహజన కార్మిక సంఘం చైర్మన్ దేపంగి గోపాల కృష్ణ అధ్యర్య లో మంగళవారం భజరిగిన కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పి ఎస్ జిల్లా నాయకులు దేపంగి రమణయ్య సీనియర్ నాయకులు మిరియాల ముసలయ్య, యువ నాయకులు దేపంగి రామచంద్ర రావు, ఎంకెఎస్ అధ్యక్షుడు దేపంగి రామకృష్ణ, జనరల్ సెక్రటరీ కోటమర్తి శ్రీనివాసరావు ,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కోటమర్తి కళ్యాణ్, సెక్రటరీ జనరల్ కత్తి కృష్ణ, ట్రేజరరి చెక్క నర్సింహా రావు, చీఫ్ సెక్రటరీ వంగూరి రమేష్, జాయింట్ సెక్రెటరీ దేపంగి నర్సింహా రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసుపాక వెంకటేశ్వర్లు (చిన్నారి), చీఫ్ సెక్రటరీ వంగూరి నరేష్, సెక్రటరీ మిరియాల రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాగా రవి, జాయింట్ సెక్రటరీ కోటమర్తి రఘు, వెల్ఫేర్ డైరెక్టర్ మిరియాల శ్రీనివాస రావు, ఎంఈఎఫ్ మాజీ అధ్యక్షుడు గద్దల వీరయ్య, బిఆర్ ఎస్ నాయకులు వలదాస్ సాలయ్య , చెక్క నర్సింహా రావు, దార రాము, మైనర్టీ నాయకులు సోటే, చెక్క రవి, గంగపురి సుధాకర్, చెక్క పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

**– దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ బీవీ రాజు, ఉపాధ్యక్షులు కళ్యాణి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ శ్రీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్నపిల్లలకి చాక్లెట్లు బిస్కెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ప్రెసిడెంట్ హలవత్ శారద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముదిగొండ వరలక్షి శ్రీ, బూర్గంపహాడ్ మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ బూసిబాక జయమ్మ, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

స్థానిక వ్యవసాయ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవ కారుడు, జ్ఞాన యోధుడు, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం



జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపక బృందం పూల మాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడు మాత్రమే కాదు యావత్ భారత దేశానికి మహిళా లోకానికి ఆత్మ గౌరవాన్ని అందించిన మహా నాయకుడు అని అన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం వల్లే దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు, అవకాశాలు లభించాయన్నారు. అంబేద్కర్‌ను నేటి యువత స్ఫూర్తి గా తీసుకోవాలని ఎనఎసఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి ఝాన్సీ రాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా డి స్రవంతి, ఎ శ్రీజన్, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో అగ్నిమాపక వారోత్సవాలను



మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద 14వ తేదీ నుండి 20వ తేదీ వరకూ నిర్వహించే వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌లను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి శశికళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట స్టేషన్ ఫైర్ ఆఫీసర్ షేక్ సైదులు, ఇతర సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో అంబేద్కర్ 135వ జయంతి వేడుక

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో మంగళవారం భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, అంబేద్కర్ కమిటీ బూసి పాండు, నూనె హనుమంతరావు, ఎన్ జయరాజు, పాము వెంకటేశ్వరావు, అల్లాడి వెంకట రామారావు, జక్కుల రాంబాబు, నార్లపాటి శ్రీను, రవీంద్ర, ముప్పిడి శ్యామ్ సుధాకర్, నండ రమేష్, నెహ్రూ, సుబ్బారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మహత్తర విలువలు అందించిన మహనీయుడు అంబేద్కర్

### పేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

సామాజిక న్యాయం సమానత్వం రాజ్యాంగ పరిరక్షణ అనే మహత్తర విలువలను దేశానికి అందించిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారా



యణ పేర్కొన్నారు. దమ్మపేటలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్ర మాలలో జారె పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంరం జారె మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాటలో నడుస్తూ విద్య, సమాన హక్కులు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. నేటి సమాజంలో వివక్షలకు తావులేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం మనందరి బాధ్యత అని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి, సీఐ నాగరాజు, ఎసఐ సాయి కిషోర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పలు గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ఆదర్శం అంబేద్కర్

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

అణగారిన అన్ని వర్గాల ప్రజల హక్కుల కొరకై పోరాడి ప్రపంచ ఖ్యాతిని పొందిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయం తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో మంగళవారం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్బ ంగా జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ జూపల్లి శశికళ పాల్గొనగా అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పి ంచారు. కేక్ కట్ చేసి పలువురికి అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ స్త్రీ సమానత్వం తో పాటు హక్కులకై పోరాడి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగరాజు, కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు






## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను దమ్మపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తనగాల



తిరుపతిరావు ఆధ్వర్యంలో మందలపల్లి ఎక్స్ రోడ్ లో ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. తిరుపతిరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యతపై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. యువత ఆయన బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆడమిల్లి పాండు, మత్తే వెంకటేశ్వరరావు, వాడే వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో జూదరులు

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దురదపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని వారి వద్ద నుండి రూ :7400/నగదు ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన చైర్ పర్సన్

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపాలిటీ చైర్ పర్సన్ జూపల్లి శశికళ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ క్రమంలో స్థానిక రింగ్ రోడ్డు




సెంటర్‌లో, పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఎండలు మండుతు న్నడంతో ప్రజలు ఉదయం సాయంత్రం వేళలోనే తమ పనులను ముగించుకోవాలని సూచించారు. ఎండల సమయంలో బయటికి రావాల్సి వస్తే తగిన రక్షణ కవచాలను ధరించి రాగలరని వివరించారు. ప్రజల, బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18 నుండి ముత్యాలమ్మ తల్లి తిరునాళ్ళు

**దమ్మపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి 29వ తిరునాళ్ళ ఈనెల 18వ తేదీన ప్రారంభమోతాయని కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ నుండి 22వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు జరిగే తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా ప్రతీ రోజు అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ పూజలు జరుగుతాయని అన్నారు. భక్తులు జాతర ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల బాటలో పయనిద్దాం..

**ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...**

**జై భీమ్ నినాదాలతో మార్మోగిన గ్రామాలు...**

*కొణిజర్ల ఏప్రిల్ 14ప్రభాత వార్త :*

ప్రపంచ మేధావి,భారతరత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చూపిన వివక్ష లేని శాంతి సమానత్వ స్వేచ్ఛలతో కూడిన ఆశయాల బాటలో పయనిద్దామని, అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పలువురు అధికారులు,నాయకులు, విద్యావేత్తలు,మేధావులు పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి,శాంతి కాముకుడు భారత



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని, మంగళవారం నాడు మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు , గ్రామ గ్రామాన అంబేద్కర్ అభిమానులు నాయకులు ఆయన చిత్రపటానికి,విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో ప్రజలు వాడవాడలా డీజే పాటలతో ర్యాలీ నిర్వహించి జై భీమ్ నినాదాలతో, బ్రహ్మరథం పట్టి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు,నాయకులు,విద్యావేత్తలు, మాట్లాడుతూ అణగారిన కులంలో పుట్టి, వివక్షత సమాజంతో అందనంత దూరంలో నెట్టివేయబడినా కూడా అట్టి ఆటవిక సమాజాన్ని సమూలంగా రూపుమాపాలంటే . ఉన్నత చదువే ఏకైక మార్గమని , ఉన్నత ఆశయంతో మొక్కవోని దీక్షతో ఉన్నత చదువులు చదివి న్యాయకోవిధుడిగా సేవలు చేస్తూనే, అణగారిన వర్గాల ప్రజలపై కొందరు కరుడుగట్టి చూపుతున్న అంటరాని వివక్షపై అలుపెరగని పోరాటం చేసి, ప్రజలను చైతన్యవంతం చేస్తూనే చివరికి భారత రాజ్యాంగాన్ని నిర్మించి, దేశ ప్రజలకు అంకితం చేసి, ప్రజలందరూ వివక్షతలు లేని స్వేచ్ఛ,సమానత్వం, సమన్యాయం, వంటి లౌకిక ప్రజాస్వామ్యతయుత భావాలతో ముందుకు నడిచి దేశ అభివృద్ధి అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షి ంచి, చట్టం ద్వారా దిశా నిర్దేశం చేసి చూపిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల బాటలో దేశ ప్రజలమైన మనమందరం కూడా పయనించాలని,అప్పుడే మనం అయనకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని, వివక్షతలు లేని సమాజాన్ని నిర్మించడానికి మన వంతు కృషి చేయాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమాల్లో పలు గ్రామాల ప్రజలు నాయకులు, అధికారులు, విద్యార్థులు అంబేద్కర్ అభిమానులు మహిళలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్**

*కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీ లాల్ పిలుపునిచ్చారు.మం గళవారం పంచాయతీ పరిధిలోని స్థానిక ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి వే డుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు.అ నంతరం వారు మాట్లాడుతూ యువత అంబేద్కర్ బాటలో పయనించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.సర్పంచ్ ద్వాలి,ఉప సర్పంచ్ బన్సీ లాల్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో గ్రామ పెద్దలు అజ్మీరా చిన్న, సూద నపు కోటయ్య, బానోత్ బావుసింగ్, అజ్మీరా శ్రీను, భుక్య శ్రీను, జర్పుల భాస్కర్, వాంకుడోత్ నరేష్,జర్పుల రామారావు,వ ర్ల ఇసాక్, కేశగని రాము లు,నాగెల్లి నరేష్, కేశగాని ప్రసాద్,అజ్మీర హరి, గ్రామస్తులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

*కారేపల్లి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రం,గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు,కుల



సంఘాలు,ప్రజా సంఘాలు,ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమరపు శ్రీనివాసరావు,సిపిఎం పార్టీ నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు,మాల మహానాడు నాయకులుసోమందల నాగరాజు,ఆదేర్ల రామారావు,వార్డు సభ్యులు రావుల రాజశేఖర్,మేకల కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రకాష్,మాల మహానాడు సభ్యులు దానబోయిన సమ్మయ్య,జిలకర వెంకటాద్రి,తోగరు శ్రీను,కొమ్ము ఉపేందర్,తడికమ్మల నరేష్,నందనూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అందరివాడని.

**.ఆయన జీవితం ఆదర్శప్రాయం.**

**బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడు కలు.**

**బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు.**

*ఏన్కూరు, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :*

డాక్టర్ బాబాసాహెబ్ అందరి వాడని..ఆయన జీవితం ఆదర్శప్రాయమని బీ జేపీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు కొనియాడారు.దేశ వ్యాప్త కార్యక్ర మంలో భాగంగా..భారతీయ జనతా పార్టీ (బీజేపీ)మండల పార్టీ ఆధ్వర్యం లో మండల కేంద్రమైన ఏనుకూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వే డుకలను ఘనంగా నిర్వహించారు.మండల తహసిల్దార్ కార్యాలయానికి ఎ దురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు..శ్రేణు లు పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నా రు.ఈ సందర్భంగా బొల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..పార్టీ హై కమాండ్ ఆదే శాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ డా క్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు.భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ జయంతిని ప్రతి ఒక్కరూ నిర్వహించుకోవాల ని ఆయన అన్నారు.రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిర స్థాయి గా ఎప్పటికీ నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆ యన కొనియాడారు.అట్టడుగు వర్గములో జన్మించి..ఎన్నో అవంతరాలు ఎ దురొచ్చిన ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆయనఅ న్నారు.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వా రికి సమ న్యాయం చేశారని ఆయన కొనియాడారు.సమాజంలోని అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ..దేశానికి రాజ్యాం గ స్ఫూర్తిని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని..సర్వ మానవ సమా న హక్కులను కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.అంబేద్క ర్ అందించిన స్ఫూర్తితోనే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.డాక్ట ర్ భీమ్ రావ్ అంబేద్కర్ భారతదేశ సామాజిక..రాజకీయ..ఆర్థిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహానేత..ఆయన జీవితం బడుగు..బలహీన..పేద వర్గాల హక్కుల కోసం సాగిన ఒక నిరంతర పోరాట గాథ..అ ణగారిన వర్గాలకు స్వాభిమానం కలిగించిన ఈ మహా పురుషుడు భారత రా జ్యాంగ నిర్మాతగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.భారత దేశం లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వర రావు,ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా సెక్రటరీ నరుకుళ్ళ వెంకటేశ్వరరావు,మం



డల మాజీ అధ్యక్షుడు నల్లబోతుల రమేష్,మండల సోషల్ మీడియా కన్వీన ర్ వజినేపల్లి దరగయ్య,ఖమ్మం జిల్లా కౌన్సిలర్ ఈసం రమేష్, బోడా ప్రవీణ్ కుమార్,భూక్యా నాగేందర్ బ ా బ ు , వ ు ం డ ల నాయకులు..కార్యకర్తలు పాల్గొ న్నారు.




## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**విగ్రహానికి పూలమాలవేసి నివాళులు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్**

*వైరా టౌన్ ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ



జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అంచిన మహోన్నత నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను ఈరోజుకి స్మరించుకుంటూ. జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుపు కుంటారు అని కొనియాడారు.

## వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*వైరా టౌన్ ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సంతోష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళి అర్పించారు.ఈ



సందర్భంగా కాట్ల సంతోష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పలితమే దేశవ్యాప్తంగా అందుతున్న సంక్షేమ పథకాలు అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొంతిబోయిన వెంకటేశ్వర్లు, పనితి సైదులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మద్దేల రవి,తుమ్మల చిన్ని ,అప్పం సురేష్, నందూరు నాగరాజు తో పాటు పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాలడుగు లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే .

*వైరా రూరల్ ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)*

వైరా మండలం లోని పాలడుగు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండలం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం లేక రైతులు మొక్కజొన్నలు అమ్ముకునే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతు న్నారు. మొక్కజొన్న రైతులు పాలడుగు సమీప గ్రామం గొల్లపూడి లో మంగళవారం మండుటెండలో రెండు గంటల పాటు రాస్తా రోకో నిర్వహించి సమస్యను అధికారుల దృష్టికి తెచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వెంటనే మార్క్ ఫెడ్ అధికారులను సంప్రదించి పాలడుగులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్,పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని జే వి ఆర్ పార్క్ సమీపంలో ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం నిర్వహించిన విష్యు కార్యక్రమం సందర్భంగా భక్తి, భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై అయ్యప్ప స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.దేవాలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేసండ్ర వెంకట వీరయ్య కి ద్రోణంరాజు మల్లికార్జున శర్మ,ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకంరాజు, వల్లభనేని పవన్, షేక్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## - అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే..



భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం నుండి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు మోటర్ సైకిల్ ర్యాలీలతో వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒక్క కులానికే గాక జాతి కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కాంస్య విగ్రహాన్ని రూ 37 లక్షలతో ఇక్కడ నిర్మించడం నా పూర్వజన్మ సుకృతంగా ఉందని సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, ఆ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రఫీ ,మల్లూర్ అంకం రాజు, అద్దంకి అనిల్, రఘు, తదితరులు హాజరయ్యారు.

## - వేణుని పరామర్శించిన సండ్ర...

టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు పర్వత నేని వేణు ఇటీవల ప్రమాదానికి పట్టణంలోని అవని వెంచర్ లోని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట్ వీరయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పుడి మహేష్ లు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

## - హాజరైన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్...

**సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**





భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సత్తుపల్లి పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద మెయిన్ రోడ్ లో ఉన్న బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాష, బొంతు సుమలత వేణు లు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని రాసిన గొప్ప వ్యక్తి, బిఆర్ అంబేద్కర్ అని,ఆ రాజ్యాంగం ప్రకారం గా దేశంలో పాలన కొనసాగటం ఆ మహనీయుని యొక్క గొప్పతనం అనిఈసందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్, కే నరసింహం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ,కౌన్సిలర్లు, పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సింగరేణిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

– విద్యార్థులకు బహుమతులు అందించిన సింగరేణి జిఎం..

**సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియా లో జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముందు ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో వ్యక్తిగతంగా వేడుకలు జరుపుకోగా, జేవిఆర్ఓసిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ , కిష్టారం ఓసిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ , జేవియర్ సిహెచ్ పిలో కె. సోమశేఖర రావు, జై వి ఆర్ డిస్పెన్సరీలో డాక్టర్ బి. నరసింహారావు ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళులర్పించారు. అనంతరం జి.ఎం. కార్యాలయంలో జరిగిన ప్రధాన వేడుకలకు జి.ఎం. చింతల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అధికారులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల్లోని 5



ప్రభుత్వ ఉన్నతపాఠశాలల(జడ్.పి.హెచ్.ఎస్) విద్యార్థులకు, రేజర్ల, సత్తుపల్లి, కిష్టారం, ఎన్టీఆర్ నగర్, కాకర్లపల్లి పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు జి.ఎం. చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంఒ అధికారులు,గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి ఎస్సీ ఎస్టీ బీసీ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన మంత్రి పొంగులేటి, కలెక్టర్

**కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

కల్లూరు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్



నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, జిల్లా కలెక్టర్ అనుదీప్ , కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసీబీ వసుంధర యాదవ్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్ రావు, ఎ ఏం సి చైర్మన్ భాగం ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




# నేడేవందపడకల హాస్పిటల్ ప్రారంభం...

## - సత్తుపల్లి రానున్న డిప్యూటీ సీఎం బట్టి, రెవెన్యూ మంత్రి పొంగులేటి...

## - కొత్త హాస్పిటల్ కి డాక్టర్లు, సిబ్బంది, ఫర్నిచర్, కొరతసమస్య...

**సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో పాత ఏరియా హాస్పిటల్ పక్కనే రూ 34 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన వంద పడకల హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. పాత ఏరియా హాస్పిటల్ నిర్మించి 50 సంవత్సరాలు కావటం, ఇది శిథిలాఅవస్థకు చేరటంతో హాస్పటల్లో రోగు లు,సిబ్బంది నానా అవస్థలు పడుతూకాలంవెళ్ళతీస్తున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై రెండేళ్ల పాటు నిర్మాణాలు జరిగిన ఈ వంద పడకల హాస్పిటల్ పూర్తి చేసుకొని కొన్ని నెలల నుంచి ప్రారంభంకోసంఎదురుచూస్తూ ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి పట్టుదలతో ఈ హాస్పటల్లో ఎట్టకేలకు బుధవారం డిప్యూటీ ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి, మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల చేతులమీదుగా హాస్పటల్ ప్రారంభించడానికి ముహూర్తం ఖరారైంది.

## - సిబ్బంది, ఫర్నిచర్, కొరత...

నూతనంగా అత్యంత సుందరంగా నిర్మించిన వంద పడకల హాస్పటల్ లో ఆపరేషన్ మేజర్ థియేటర్, మైనర్ థియేటర్, ఎమర్జెన్సీ వార్డు, డయాలసిస్ వార్డు, చిన్నపిల్లల వార్డు ,ఐ అండ్ ఈ ఎన్ టి కన్సల్టెంట్ వార్డు, బ్లడ్ స్టోరేజీ, ఎక్రే రూము తదితర గదులు అద్భుతంగా నిర్మించారు. ఈహాస్పిటల్ లో అన్నివిభాగాలుపనిచేయాలంటే వైద్యులు, సిబ్బంది, ఫర్నిచర్, కొరతతో ప్రారంభంలోనే హాస్పటల్కొట్టుమిట్టాడుతుంది. రూ 34 కోట్ల రూపాయల అంచనాతో మూడు అంతస్తులతో, 120 గదులతో నిర్మించిన ఈ అధునాతన హాస్పటల్కు పూర్తిస్థాయిలో పనిచేయటానికి 59 మంది వైద్యులు అవసరం ఉంది, కానీ ప్రస్తుతం 11 మంది వైద్యులే పనిచేస్తున్నారు, వీరులో ఐదుగురు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న వైద్యులే. గైనకాలజిస్టు 13 మంది అవసరం ఉండగా కేవలం ప్రస్తుతం ఇద్దరూ గైనకాలజిస్ట్ వైద్యులు మాత్రమే ఉన్నారు. అలాగే ఐసీయూ 24 గంటలు పని చేయాలంటే నలుగురు మత్తు డాక్టర్ల అవసరం కానీ ఒక్కరు కూడా ప్రస్తుతం లేరు. స్టాఫ్ నర్స్ లు 20 నుంచి 25 మంది కావాలి, అలాంటిది 18 మంది ఉండగా వీరిలో ఐదుగురు డిప్యూటేషన్ పై కొనసాగుతున్నారు. స్వీపర్లు 24 మంది ఉండగా మరో 24 మంది అవసరం. డాక్టర్లు, సిబ్బంది, ఫర్నిచర్ కొరత తో కొట్టుమిట్టాడుతున్న ఈ 100 పడకల హాస్పటల్ సక్రమంగా సద్వినియోగం కావాలంటే పైన తెలిపినవి సమకూర్చితే ప్రజలకు ఈ హాస్పటల్ పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి వస్తుందని ప్రజలు కోరుకుంటున్నారు.

## - హాస్పటల్ పై 70 గ్రామాలు ఆధారపడ్డాయి....

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి వంద పడకల హాస్పిటల్ పై సత్తుపల్లి తో పాటు గంగారం పీహెచ్సీ, ఏంసూరు పీహెచ్సీ, తోపాటు సరిహద్దును గల ఆంధ్రాలోని చింతంపల్లి, గురుబట్ల గూడెం, ఎండపల్లి ,రాఘవపురం, లింగగూడెం, మల్లేశ్వరం, తదితర సుమారు 70 గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం వివిధ వ్యాధులతో ఈ హాస్పటల్ కు వస్తుంటారు. ప్రతిరోజు ఓపి పేషెంట్లు 250 నుంచి 350 వరకు వస్తుండగా, సీజన్లో ఈ సంఖ్య 400 వరకు పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. అలాంటి ఈ హాస్పిటల్కు అన్ని సదుపాయాలు కల్పించే ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అంబేద్కర్ సేవలు ఆదర్శనీయం..

### గట్టుసింగారం సర్పంచ్ మేడేపల్లి విజయ

కూసుమంచి,ఏప్రిల్ 14 (ప్రభాతవార్త ) :

అంటరానితనం,అస్పృశ్యత వివక్షల పైలులపెరగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకి దిశను చూపిన స్ఫూర్తి ప్రదాత డా.బిఆర్.అంబేద్కర్ అని సర్పంచ్ మేడేపల్లి విజయ అన్నారు.కూసుమంచి మండలంలోని



గట్టుసింగారం గ్రామ పంచాయితీలో మంగళవారం అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అసమానతలు లేని సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన అపర మేధావి అంబేద్కర్ అని చెప్పారు.సమాజంలో అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి ,అస్పృశ్యతను రూపుమాపేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని,ఆయన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్, ఉప సర్పంచ్ శీలం జానయ్య,వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు,సిబ్బంది, పాల్గొన్నారు.

## అధికారుల అలసత్వమా..? దాసోహమా..?

### పంచాయతీ ఆదాయానికి శాపంగా మారినతీరు

### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

కూసుమంచి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)

: కూసుమంచి మండలంలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వలన గ్రామ పంచాయతీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది అని తెలిసినప్పటికీ అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించి మార్చి 31వ తారీఖు లోపు పూర్తి చేయవలసిన గ్రామపంచాయతీ షాపుల వేలంపాట పూర్తి చేయకుండా తాత్సారం చేయడంవెనుక ఆంతర్యం అర్థంగాని ప్రశ్నగా మిగులుతుంది.దీంతో పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి పడినట్లు అయింది. ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యి 15 రోజులు అయినప్పటికీ ఇప్పటికీ కూడా





గ్రామపంచాయతీ భవనాల వేలంపాట పూర్తి చేయకపోవడం పంచాయతీ కార్యదర్శి, మండల అధికారుల నిర్లక్ష్య ధోరణి తెలియజేస్తుంది. కావాలనే అధికారులు కేవలం ఒక వర్గానికి కొమ్ము కాయడం కోసమే ఇంత తాత్సారం చేస్తున్నారని మండలకేంద్రంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారని, వారి తీరు అందుకు రుజువుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఇంకా షాపులు స్వాధీనం చేసుకోవడంలో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో, ఎవరి కోసం రాజకీయం చేస్తున్నారో అర్థం కాని మతలబు. గత సంవత్సరం అద్దెలు ఆధారంగా అద్దె నిర్ణయం తీసుకోకుండా, స్లాబ్ ధర లేకుండా కేవలం కంటి తుడుపు చర్యగా నామమాత్రపు ధరలకు అప్పనంగా అప్పగించే ప్రయత్నం లో అధికారులు బిజీ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే షాపులను స్వాధీనం చేసుకొని సరైన ధరలను నిర్ణయించి గ్రామ పంచాయితీ ఆదాయము పెంచి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## దేగల సైదయ్య ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

నేలకొండపల్లి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త:

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన అమరజీవి దేగల సైదయ్య ఆశయ సాధన కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవీ రామిరెడ్డి, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు వెల్లడించారు. మంగళవారం కొర్లగూడెం గ్రామం నందు సిపిఎం నాయకుడు, అమరజీవి దేగల సైదయ్య 30వ వర్ధంతి సభ జరిగింది. దేగల సైదయ్య స్థూపం వద్ద సిపిఎం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నివాళులు, అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీ కృష్ణ, మంకెనపల్లి నరసింహారావు, మాజీ సర్పంచ్ దేగల మమత, సైదయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## .సామాజిక చైతన్య స్ఫూర్తి ప్రదాత డాక్టర్ అంబేద్కర్

### మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడి

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

సామాజిక చైతన్య స్ఫూర్తి ప్రదాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. తొలుత



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం కు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ అణగారిన, బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. అంబేద్కర్ సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, మండల బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎండి వాజిద్, లింగం ఎలమంద, ఎస్.కె హుస్సేన్, గొలుసు రవి, కొండా కనక ప్రసాద్, పగిడికత్తుల రాంబాబు,కోటి శ్రీనివాసరావు, దేవరశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ , మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల ఈదయ్య తదితరులు పాల్గొన్నారు. అంతేగాక, మండలం లోని పలు గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

### పలువురు ప్రముఖులు అంబేద్కర్ విగ్రహాలకు ఘనంగా నివాళులు...

తిరుమలాయపాలెం ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఏప్రిల్ 14, 2026న మండల కేంద్రంలో మరియు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.బీరోలు, మేడిదపల్లి, పిండిప్రోలు కొక్కిరేణి, ఎర్రగడ్డ, దమ్మాయిగూడెం, ఏలువారి గూడెం, బచ్చోడు, జూపెడ, కాకరవాయి, సుబ్లేడు,మహమ్మదాపురం, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం , జల్లేపల్లి, హైదర్ సాయి పేట రఘునాథపాలెం వంటి గ్రామాల్లో దళిత వర్గాలు,బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్, వంటి వివిధ పార్టీల నాయకులు, అభిమానులు నీలిరంగు జెండాలతో, అంబేద్కర్ ఫోటోలతో ర్యాలీలు నిర్వహించి, క్రమశిక్షణతో కూడిన వేడుకలను జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించి, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఆయన రాజ్యాంగ సేవలను, సమ సమాజ స్థాపన కోసం చేసిన పోరాటాన్ని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని, ఆయన అందించిన రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతను పలువురు వక్తలు గుర్తుచేసుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచులతో పాటు కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని వేడుకలు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధరావత్ సుజాత, బోడ మంజు రవి, గుమ్మడి దేవబిక్షం, నరేందర్ రెడ్డి, గూడూరు ఉపేందర్, నల్లమల్ల కీర్తి నీరన్ కుమార్, కామల్ల సువార్త, సంఘ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి, దళిత నాయకులు మందడి ఇజ్రాయిల్, కొప్పుల అశోక్, కె. లక్ష్మణ్, డి. ఉపేందర్, యన్. వెంకన్న బి. మధు టీ. రవి తదితరులు పాల్గొన్నారు.






## మహనీయుల సేవలు చిరస్మరణీయం..

### కూసుమంచి తహసీల్దార్ డీ సైదులు

కూసుమంచి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :

మహనీయుల సేవలు చిరస్మరణీయం అని కూసుమంచి తహసీల్దార్ డీ సైదులు అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి అంబేద్కర్



చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి ఆయన జీవితం త్యాగం చేశారన్నారు. భారతదేశంలోని ప్రతిపౌరుడు గౌరవంగా జీవించాలని కలలు కన్న గొప్పవ్యక్తి అంబేద్కర్ అన్నారు. నేటి తరాలకు అంబేద్కర్ చూపిన మార్గం అనుసరణీయం అన్నారు. యుగపురుషుడుగా ఆయన దేశానికి చేసిన సేవలు ఈ రోజు అంతర్జాతీయంగా కొనియాడబడుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు రాము, జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ మురళి, ఏఎస్వో, జీపీవోలు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## విశ్వమానవుడు బీఆర్ అంబేద్కర్..

### కూసుమంచి సర్పంచ్ కొండా క్రిష్ణవేణి

కూసుమంచి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :

విశ్వమానవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కూసుమంచి సర్పంచ్ కొండా క్రిష్ణవేణి అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం పురస్కరించుకుని కూసుమంచి మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి, అంతోటి వెంకన్న, చెరుకుపల్లి వీరయ్య, అర్వపల్లి ఉపేందర్, గ్రామస్తులు మంద శేఖర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా అంబేద్కర్ ఈ రోజు కీర్తించబడుతున్నారన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. నేడు మహిళలు అన్నిరంగాలలో రాణిస్తున్నారంటే అంబేద్కర్ చలువేనన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క జాతికి, ఏ వర్గానికి పరిమితమైన వ్యక్తి కాదని, దేశంలోని అన్నివర్గాలకు ఆరాధ్యుడన్నారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే మనమందున్న కర్తవ్యం అన్నారు. అనంతరం బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచిగా కీర్తించబడ్డారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వందపడకల హాస్పిటల్ ప్రారంభం

**సత్తుపల్లి రానున్న డిప్యూటీ సీఎం బట్టి, రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**కొత్త హాస్పిటల్‌కి డాక్టర్లు, సిబ్బంది, ఫర్నిచర్, కొరత సమస్య**



**సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో పాత ఏరియా హాస్పిటల్ పక్కనే రూ 34 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన వంద పడకల హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. పాత ఏరియా హాస్పిటల్ నిర్మించి 50 సంవత్సరాలు కావటం, ఇది శిథిలాఅవస్థకు చేరటంతో హాస్పటల్లో రోగు లు,సిబ్బంది నానా అవస్థలు పడుతూకాలంవెళ్ళతీస్తున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై రెండేళ్ల పాటు నిర్మాణాలు జరిగిన ఈ వంద పడకల హాస్పిటల్ పూర్తి చేసుకొని కొన్ని నెలల నుంచి ప్రారంభంకోసంఎదురుచూస్తూ ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి పట్టుదలతో ఈ హాస్పటల్లో ఎట్టకేలకు బుధవారం డిప్యూటీ ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి, మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల చేతులమీదుగా హాస్పటల్ ప్రారంభించడానికి ముహూర్తం ఖరారైంది. సిబ్బంది, ఫర్నిచర్, కొరత...నూతనంగా అత్యంత సుందరంగా నిర్మించిన వంద పడకల హాస్పటల్ లో ఆపరేషన్ మేజర్ థియేటర్, మైనర్ థియేటర్, ఎమర్జెన్సీ వార్డు, డయాలసిస్ వార్డు, చిన్నపిల్లల వార్డు ,ఐ అండ్ ఈ ఎన్ టి కన్సల్టెంట్ వార్డు, బ్లడ్ స్టోరేజీ, ఎక్స్రే రూము తదితర గదులు అద్భుతంగా నిర్మించారు. ఈహాస్పిటల్ లో అన్నివిభాగాలుపనిచేయాలంటే వైద్యులు, సిబ్బంది, ఫర్నిచర్, కొరతతో ప్రారంభంలోనే హాస్పటల్కొట్టుమిట్టాడుతుంది. రూ 34 కోట్ల రూపాయల అంచనాతో మూడు అంతస్తులతో, 120 గదులతో నిర్మించిన ఈ అధునాతన హాస్పటల్కు పూర్తిస్థాయిలో పనిచేయటానికి 59 మంది వైద్యులు అవసరం ఉంది, కానీ ప్రస్తుతం 11 మంది వైద్యులే పనిచేస్తున్నారు, వీరులో ఐదుగురు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న వైద్యులే. గైనకాలజిస్టు 13 మంది అవసరం ఉండగా కేవలం ప్రస్తుతం ఇద్దరూ గైనకాలజిస్ట్ వైద్యులు మాత్రమే ఉన్నారు. అలాగే ఐసీయూ 24 గంటలు పని చేయాలంటే నలుగురు మత్తు డాక్టర్ల అవసరం కానీ ఒక్కరు కూడా ప్రస్తుతం లేరు. స్టాఫ్ నర్స్ లు 20 నుంచి 25 మంది కావాలి, అలాంటిది 18 మంది ఉండగా వీరిలో ఐదుగురు డిప్యూటేషన్ పై కొనసాగుతున్నారు. స్వీపర్లు 24 మంది ఉండగా మరో 24 మంది అవసరం. డాక్టర్లు, సిబ్బంది, ఫర్నిచర్ కొరత తో కొట్టుమిట్టాడుతున్న ఈ 100 పడకల హాస్పటల్ సక్రమంగా సద్వినియోగం కావాలంటే పైన తెలిపినవి సమకూర్చితే ప్రజలకు ఈ హాస్పటల్ పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి వస్తుందని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎగ్జిబిషన్ అనుమతులకై మస్కాన్

**అనుమతులు లేకుండానే ఏర్పాట్లు పూర్తి**

**అన్ని అనుమతులు ఉన్నాయంటూ బురిడీ**

**పురపాలక అనుమతులు లేకుండానే ఫైర్ క్లీన్ చీట్**

**ప్రమాదమున్న పాఠశాల, గ్యాస్ గోదాం ఎన్ఓసిలు**

**ఎగ్జిబిషన్ స్థల వివాదంలో పాఠశాల, ఓ వ్యాపారి మధ్య వాగ్వాదం**

**ఎగ్జిబిషన్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆగ్రహం..?**






**ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

అనుమతులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసి, అన్నీ క్లియర్" అంటూ అధికారులను మభ్యపెట్టే ప్రయత్నం.. ఫైర్, మున్సిపల్, రెవెన్యూ వంటి కీలక శాఖల అనుమతులు లేకుండానే ఎగ్జిబిషన్ నిర్వహణకు రంగం సిద్ధం కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాలకు కేరాఫ్‌గా నిలిచే పాఠశాల పరిసరాలు, గ్యాస్ గోదాం పక్కన ప్రదర్శన ఏర్పాటు చేయడం ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యానికి నిదర్శనమా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**అనుమతులు లేకుండానే ఏర్పాట్లు పూర్తి**

ఇల్లందు పట్టణ నడిబొడ్డున అటు గ్యాస్ గోదాం ఇటు పెట్రోల్ బంక్ మధ్యలో నిర్వహించబోయే ఎగ్జిబిషన్ చుట్టూ వివాదాలు రోజురోజుకు ముదురుతున్నాయి. సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే నిర్వాహకులు ఏర్పాట్లు దాదాపు పూర్తి చేయడం గమనార్హం. ప్రజలను ఆకర్షించేందుకు భారీగా స్టాళ్లు, వినోద వసతులు సిద్ధం చేస్తూ, "అన్ని శాఖల నుంచి అనుమతులు పొందాం" అంటూ ప్రచారం చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

**ఫైర్ క్లీన్ చిట్‌పై అనుమానాలు**

అయితే వాస్తవ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని సమాచారం. ముఖ్యంగా పురపాలక శాఖ నుంచి అవసరమైన అనుమతులు లేకపోయినా, ఫైర్ సేఫ్టీ క్లీన్ చిట్ ఉన్నట్లు చూపించడం అనుమానాలకు తావిస్తోంది. అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎమర్జెన్సీ మార్గాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలు వంటి అంశాలు సక్రమంగా ఉన్నాయా అన్నదానిపై ఎలాంటి స్పష్టత లేదు.

**ప్రమాదానికి ఆహ్వానం పలుకుతున్న స్థలం**

ఇంకా ప్రమాదకర విషయం ఏమిటంటే, ఎగ్జిబిషన్ స్థలం పక్కనే ఒక పాఠశాల మరియు గ్యాస్ గోదాం ఉండటం. ఇలాంటి సున్నిత ప్రాంతంలో భారీ జనసమ్మర్థం కలిగే కార్యక్రమాన్ని అనుమతించడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్నపిల్లలు చదువుకునే పాఠశాల సమీపంలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్లో ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే కనీసం బయటకు వెళ్లేందుకు మార్గం సైతం మూసివేయడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. స్థల వివాదం... వాగ్వాదానికి దారిఇదిలా ఉండగా, ఎగ్జిబిషన్ స్థలంపై మరో వివాదం కూడా తెరపైకి వచ్చింది. ఆ స్థలం విషయంలో పాఠశాల యాజమాన్యం మరియు ఒక వ్యాపారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. భూమి యాజమాన్యం, వినియోగ హక్కులపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తోంది. మోనంలోనే అధికారులు... బాధ్యత ఎవరిది?ఈ నేపథ్యంలో, సంబంధిత శాఖలు ఇంకా మోనం పాటించడం అనుమానాలకు తావిస్తోంది. అనుమతులు లేకుండా జరుగుతున్న ఏర్పాట్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేకపోవడం గమనార్హం.ఎగ్జిబిషన్ కు అనుమతులు ఇవ్వలేదు: గణేష్, మున్సిపల్ కమిషనర్ ఇల్లెందు పట్టణంలో ఏర్పాటు చేస్తున్న ముస్కాన్ ఎగ్జిబిషన్ కు మున్సిపల్ తరఫున ఎటువంటి అనుమతులను ఇవ్వలేదు. అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లయితే తగిన చర్యలు తీసుకుంటాం.



# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాల్యం నుండి కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు ప్రతాప్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, ఆర్ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, లాల్ బాబు, కృష్ణారావు, ఎస్సైలు జి.ప్రవీణ్, జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.










# భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి భారత రాజ్యాంగ రూపకర్తగా అనేకమంది బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారి జీవితాలలో కూడా తలరాతలు మార్చి మన దేశం యొక్క దిశా నిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మన అందరి వాడని కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ,జయంతి సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అంబేద్కర్ సెంటర్ వద్ద,బండిపాడు పంచాయతీ పరిధిలోని రాయిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి గురించి ఆలోచన చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని,ఆయన ఒకే వర్గం చెందిన వ్యక్తి కాదని ఈ దేశ నిర్మాణ కర్త గా సామాజిక అసమానతలు కుల వివక్షలు ఆర్థిక వెనుకబాటుతనం వంటి అన్నిటిని సమూలంగా తొలగించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని పేర్కొన్నారు.ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈ ప్రపంచంలోనే ఒక ఆదర్శంగా నిలిచిందని, ప్రత్యేకంగా మహిళల హక్కులు, స్త్రీలకు ఆస్తిలో పురుషులతో సమానంగా వాటా, రోజుకు 12 నుంచి ఎనిమిది గంటలకు పని దినం తగ్గించడం ఫ్యాక్టరీల చట్టం, అంటరానితనానికి వ్యతిరేకంగా చట్టపరమైన రక్షణ లాంటి చట్టాలను రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా, ఈనాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం ను, హక్కులు ఆ మహానుభావుడు పెట్టిన బిక్షం అని పేర్కొన్నారు.కుల వ్యవస్థ కొనసాగుతున్నంతకాలం సమానత్వం సాధ్యం కాదని, ఆయన నిరంతరం పోరాటం చేశారని, వారి ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలని,ఆయనను ఒక వర్గానికి పరిమితం చేయకుండా జాతీయస్థాయిలో గౌరవం అందించాల్సి న బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బండిపాడు సర్పంచ్ గుగులోత్ రమాదేవి, రవి, కొమ్మి నేపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, బండిపాడు పంచాయతీ ఉపసర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, వార్డు మెంబర్లు ధనియాకుల మాధవరావు, మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు,ఎస్.కె రబ్బానీ పాషా, మేకల మల్లికార్జున్, గుగులోతు మంగ, చిన్నబోయిన వీరబాబు ఉబ్బని నాగార్జున, చిన్నబోయిన వీరబాబు, గుగులోత్ కిషన్, బొమ్మగాని ఉప్పలి,చిన్నబోయిన సత్యం లాకావత్ నెహ్రూ,శీలం పుల్లయ్య,మోదుగు ఆనందరావు,గుండ్ల వెంకన్న, హరి, పగిడిపల్లి రాములు, జల్లి వెంకన్న,ఉబ్బని భద్రయ్య,సత్తి చిట్టిబాబు, పాటిబండ్ల రమేష్, లాకు,నీరుడు కొండల్ రావు, పల్లె వెంకట రాములు, గుండ్ల ఏసోబు, నాగపురి వంశీ, నీరుడు బిక్షం, రాజేష్, బాదావత్ నాగరాజు, గుగులోతు రవి, పలిమెల వెంకయ్య,నాగండ్ల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల..

## దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.**

**వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు.బాదావతు బాలాజీ.**

**ఏన్కూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల..దళితుల సంక్షేమం కోస ము పోరాడిన యోధుడని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బాదా వతు బాలాజీ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత..మహనేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు..కలిసి అ త్యంత వైభవంగా నిర్వహించారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి..మండలనాయకులు. .బీఆర్ఎస్ శ్రేణులు పా లాభిషే కం నిర్వహించి..పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాదావతు బాలాజీ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే గొప్ప ప్రజా స్వామ్య దేశంగా ఈరోజు భారతదేశం నిలవడానికి ప్రధాన కారకులు రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ప్రభుత్వ ఫలాలు అందరి కీ చెందాలని.. సామాజికంగా. .ఆర్థికంగా అందరిని సమానంగా చూడాలని..రా జ్యాంగాన్ని రూపొందించడంతో..నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకార మే దేశం నడుస్తుందని ఆయన అన్నారు.ఉన్నతాధికార హోదాలు..ధనార్ధన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని ఆయన తెలిపారు.ఎన్నో ఉన్నత పదవులను సైతం తృణపాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడని ఆయన కొనియాడారు. భారతదేశ ప్రధమ న్యాయశాఖ మంత్రిగా.. రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షు నిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన తెలిపారు.అనంత రం పలువురు నాయకులు మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచే కష్టపడి చది వి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్..ఆశయాలు..సామాజిక న్యాయం..స మానత్వం కోసంచేసిన విశేష కృషిని స్మరించుకుంటూ నినాదాలు చేశారు.డా క్టర్.బిఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృ షి చేయాలని పిలుపు నిచ్చారు.భారత రాజ్యాంగ నిర్మాత..భారతరత్న డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రతి సంవత్స రం ఏప్రిల్ 14వ తేదీ న దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతాయని..1891 ఏప్రిల్ 14వ తేదీన జన్మిం చిన అంబేద్కర్..సామాజిక సమానత్వం..హక్కుల కోసం పోరాడిన మహనీ యుడని కొనియాడారు.అవమానాల చీకటి నుంచి ఆత్మ గౌరవ శిఖరాల వై పు సాగిన మహాప్రస్థానం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అన్నారు.ఈ కా ర్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యండ్రాతి మోహన్ రావు,మాజీ సర్పం చ్ భూక్యా బాలాజీ,ఎస్కే ఖాసిం,పూర్ణ కంటి నాగరాజు,ఇటుకాల రాజు,గడ్డం వెంకటేశ్వర్లు,మొగిలి కృష్ణ,బాదావతు నాగేష్,నాయకులు మరియు కార్యకర్త లు,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

**ఏన్కూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భారత రా జ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలం గాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగాఉద్యమ కారులు మాట్లాడుతూ..ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెం టనే అమలు పరచాలని..తెలంగాణ తల్లికి మొరపెట్టుకోవటం జరిగిందని అ న్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్స రాలు కావస్తున్న ఆరు గ్యారెంటీలలో పొందు పరిచినటువంటి ఉద్యమ కారు ల అంశం గురించి కనీస ఇంత వరకు చర్చ కూడా జరగటం లేదని..ఉద్యమ కారుల గుర్తింపు కోసం కమిటీ వేస్తే ప్రతిపాదన కూడా ఇంత వరకు తేలేదని ఉద్యమ కారులు అన్నారు.ఉద్యమ కారుల హక్కుల కోసం ఈ నెల18వ తే దీన హైదరాబాద్ తార్నాక్ లో జరిగేటటువంటి సమావేశానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమకారులు అందరు హాజరు అయ్యి రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం కమి టీ సూచనల మేరకు తదుపరి కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల చివరికల్లా ఉద్యమకారుల గుర్తింపు కోసం కనీసం కమిటీ కూడా వేయకపోతే ఉద్యమకారులు ప్రభుత్వానికి తమ సత్తా చూపటానికి సిద్ధంగా ఉండాలని కోరారు.ఏనుకూరు మండలానికి చెందిన తెలంగాణ ఉ ద్యమకారులు పార్టీల కతీతంగా పాల్గొని అన్ని రాజకీయ పార్టీలు తమ న్యా యమైన కోర్కెలను తీర్చటానికి సహకరిం చాలని కోరారు.ఉద్యమ కారుల కో రికల కోసం అన్ని రాజ కీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా సభ్యులు గిద్దగిరి సత్యనారాయ ణ ఉద్యమ నాయకులు,బీజేపీ,బీఆర్ఎస్,సీపీఐ,కాంగ్రెస్,ఎంల్ పార్టీలకు చెం దిన ఉద్యమ నాయకులు కొండే వెంకటేశ్వరరావు,కొవ్వూరి నాగేశ్వరరావు, మంకెన కృష్ణ,తాళ్లూరి వెంకటప్పయ్య,కొంటు సాంబయ్య,ఇటికాల రాజు,మో రబోయిన కృష్ణ,నల్ల బోతుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిరసన

**వైరా రూరల్ ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)**

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ రైతులు రాస్తారోకో నిర్వహించారు కు పలు పార్టీలు సంఘీభావం తెలిపాయి. అష్టగుర్తి, గొల్లనపాడు, పాలడుగు, రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు . అ ఖిలపక్ష ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకోలోకొనుగోలు కేంద్రాలు లేక రైతులు



పంట అమ్మకాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేపట్టాలని కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు ఆరుకాలం రైతులు పండించిన పంటకు కాంక్షలు పెట్టడంతో పాటు రైతులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని మాటలకే పరిమవుతున్నారు తప్ప కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మరోపక్క వాతావరణంలో మార్పులు చోటుచేసుకు ంటున్నాయని ఎప్పుడు వర్షాలు వస్తాయో పన్నిన పంట ఎక్కడ నీటపాలై తుందని ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ,రాస్తారోకో కారణంగా సుమారు 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్‌తో ఫోన్‌లో రైతులతో మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అరెం రవి, షేక్ ఫత్తే మహ మ్మద్

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రా మానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటి వ్ మెంబర్ అరెం రవి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్ మంగళ వారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘ నంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రమా ణ స్వీకారం చేశారు.జిల్లా నూతన కార్యవ ర్గంలో స్థానం పొందిన ఇరువురు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,టీపీసీసీ అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్,ఖమ్మం ఎంపీ రాఘురాం రెడ్డి,తెలంగాణ రాష్ట్రఅగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో వారు ప్రమాణ స్వీ కారం చేసి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినం దించారు.పార్టీ అభివృద్ధికి, ప్రభుత్వ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తి వం చన లేకుండా కృషి చేస్తామని ఈ సంద ర్భంగా వారు స్పష్టం చేశారు.



## వాస్తవాలను వక్రీకరించి తప్పుడు ఆరోపణలు

### అభివృద్ధి పనులను అడ్డుకుంటే సహించేది లేదు

### రాజకీయ కక్ష సాధింపు చర్యల పట్ల ఆక్షేపన

### సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు

*కారేపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

వాస్తవాలను వక్రీకరించి ప్రజావాణిలో పలువురు చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అభివృద్ధి పనులను అడ్డుకుంటే సహించేది లేదని బజ్జ తండ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. కారేపల్లి లో మంగళవారం విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఓటమిపాలైన మాజీ సర్పంచ్ అనుచరులే రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చేస్తున్న తప్పుడు



ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. గతంలో పంచాయతీ అభివృద్ధి పనులకు నీటి బోరును వినియోగించినప్పుడు లేని ఆరోపణలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయో ప్రజలకే అర్థమవుతుందన్నారు. పంచాయతీ అభివృద్ధి పనులలో రాజీ పడే ప్రసక్తి లేదని పనులను అడ్డుకుంటే సహించేది లేదని అన్నారు. వివాదాలకు తావు లేకుండా తాను అభివృద్ధి పనులు చేపడితే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వైకుంఠధామానికి సిసి రహదారి పనులకు వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా కోసం వెళితే మోతిలాల్ కళ్యాణ్ ఇద్దరు కరెంట్ ఫీజు తొలగించడమే కాకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయటం సరైంది కాదన్నారు. నాపై వ్యక్తిగత ఆరోపణలు చేసినందుకే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు అజ్మీర్ నరేన్ అజ్మీర హేమ్లా నాయక్ అజ్మీర కిషోర్ అజ్మీర సురేష్ అజ్మీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి బెల్ కంపెనీ జిఎం వితరణ

*కారేపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని సీతారాంపురం పంచాయితీ అనంతరం తండా



గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నా అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి కారేపల్లి కి చెందిన హైదరాబాద్ బెల్ కంపెనీ జనరల్ మేనేజర్, శ్రీరామ డైరీ ఫామ్ అధినేత గుగులోత్ రవి నాయక్ ఆలయానికి పది వేలు వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీర వీరన్న నరేష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

### అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిఐ బి.తిరుపతి రెడ్డి, కారేపల్లి సిఐ ఎన్. సాగర్

*కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*

ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఖమ్మం టాస్క్ ఫోర్స్ సీఐ బి.తిరుపతిరెడ్డి, కారేపల్లి సిఐ ఎన్.సాగర్, స్థానిక ఎస్సై పీ. శ్రీకాంత్ పిలుపునిచ్చారు.కామేపల్లి మండ లం కొత్త లింగాలలో




మంగళవారం నిర్వహించిన అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు.ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని కోరారు.ని బంధనలు పాటించి ప్రమాదాలను నివా రించాలని కోరారు.వాహనదారులు అతి వేగం వీడి హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాల ని కోరారు.నిబంధనలు పాటిస్తే ప్రమాదా లు తగ్గుతాయన్నారు.అనంతరం రోడ్డు భద్రతపై ప్రజలు, పోలీసులు, ప్రజా ప్రతిని ధులు, యువకులు, వాహనదారులు, గ్రామస్తులు, మండల వాసులు సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త లింగాల సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి అధికారులు, రవాణా అధి కారులు, పోలీసులు, వాహనదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ ప్రగతికి వెలుగుబాట.

### .చేయూత ట్రస్ట్ సహాయం....

*కొణిజర్ల ఏప్రిల్ 14 ప్రభాత వార్త :*

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని. చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండల పరిధిలో చిన్న మునగాల గ్రామంలో గల పేద వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ సభ్యులు ద్వారా అందించినారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు వేల్పుల జయరాజు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్స రం వెనకబడిన పేదలకు చేతనైన సాయం అందించడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ కూడా ఆపదలో ఉన్నవారికి చేతనైన సహాయం అందించడం అలవాటుగా మార్చుకోవాలని. తద్వారానే అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గాన్ని పాటిస్తామని. ఉన్నత విద్య ద్వారా మాత్రమే ఉన్నత భవిష్యత్తుకు, సమాజ ప్రగతికి వెలుగు బాట చూపుతుందని, విద్యార్థులందరూ ఉన్నతంగా చదువుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకొని, అభివృద్ధికి బాటలు వేసుకొని ఆపదలో ఉన్న వారికి చేతనైన సహాయం అందించి ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రూప్ 2 ఏసిటిఓ శేషు,పలువురు టీచర్లు, పాపగంటి రవి, అన్నెపోగు సత్యంబాబు, పాపగంటి జయ కుమార్, చంద్రశేఖర్, గ్రామ పెద్దలు చుక్కయ్యా, రవి, చిన్న బాబు, రాజేష్,ధర్మయ్య,సత్యానందం, బెంజిమెన్, వార్డు మెంబర్లు ఏసోబు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## కంకర టిప్పర్లను అడ్డుకున్న ప్రజాప్రతినిధులు

*కూసుమంచి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంగుండా ఇష్టారాజ్యంగా కంకర తరలిస్తూ, రోడ్లవెంట కంకర కుప్పలుగా పడి, అనేక ప్రమాదాలకు కారణమవుతున్న టిప్పర్లను మంగళవారం కూసుమంచి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. కంకర తరలింపులో జాగ్రత్తలు తీసుకోవాలని, అధికలోడు తరలించవద్దని, రోడ్డుపై కంకర పడి ద్విచక్రవాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సంబంధిత బాధ్యులు వచ్చేవరకు లారీలను కదలనీయలేదు. రోడ్డు పై కంకర రాశులుగా పడడంతో ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని నిలదీశారు. కంకర తరలింపులో జాగ్రత్తలు తీసుకోకుండా తరలిస్తే ఈ రహదారిగుండా ఒక్క టిప్పర్ కూడా రానీయం అని ఘాటుగా స్పందించారు. అనంతరం బాధ్యులు రావడంతో రోడ్డుపై పడిన కంకర మొత్తం ఊడిపించి ఎత్తించారు. ఇకనుంచి కంకర గిల్ల రోడ్డుపై పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండా క్రిష్ణవేణి, ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి, అర్వపల్లి ఉపేందర్, చెరుకుపల్లి వీరయ్య, అంతోటి వెంకన్న, గ్రామస్తులు మంద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లిలో వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

### భక్తిశ్రద్ధలతో పడిపూజ,మహానదానం ఎస్సై పి.శ్రీకాంత్, సర్పంచ్ లకు సత్కారం

*కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను కామేపల్లి షిరిడి సాయి మందిరంలో మం గళవారం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని ఉదయాన్నే స్వామియే





శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ మొంద్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వ ర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు,ప్రత్యేక పూజలు అనంతరం పడిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మందిర ప్రాంగణంలో సుమారు వేలాది మంది భక్తులకు మహా అన్నదానం చేశారు.వేడుకల్లో పాల్గొన్న ఎస్సై పి.శ్రీకాంత్,కామేపల్లి, రామకృష్ణాపురం, పాత లింగాల సర్పంచ్ లు అజ్మీర బుల్లి, అజ్మీర ద్వాలి,కిన్నెర సుజాత, గ్రామ పెద్దలు నాగు బండి హనుమంతరావు, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య,ఉప సర్పంచ్ లు అజ్మీర బన్సీలాల్,అజ్మీర నాగమణి, తాళ్ల గూడెం మాజీ ఉపసర్పంచ్ పుచ్చకాయల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు భాగం రం గారావు,సాయిబాబా ఆలయ కమిటీ చై ర్మన్ ఏర్రా నాగార్జున రావు,తేరాల నారా యణరావు,గునిగంటి వెంకట్,సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము తదితరులను పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది.

## లిమెలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

### మండలం అంతా పండుగ వాతావరణం..

### ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసిన వైనం

*పలిమెల, ఏప్రిల్ 14, ప్రభాత వార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో భారత రాజ్యాంగ శిల్పి మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రం నుంచి గ్రామ స్థాయి వరకు ప్రతి చోట నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, మండలం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించాయి. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం....పలిమెల మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీఓ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది, అధికారులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలు, సమానత్వం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు.గ్రామపంచాయతీలలో వైభవంగా వేడుకలు.....మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రతి గ్రామంలో విగ్రహాలు, చిత్రపటాలను అలంకరించి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అవగాహన సభలు నిర్వహిస్తూ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని“విద్య, సంఘటన, పోరాటం” అనే నినాదాలను ప్రతిధ్వనింపజేశారు.అంబేద్కర్ ఆశయాలే మన మార్గం...

# మంత్రి పొంగులేటి చేతులు మీదుగా ఆలయ ప్రతిష్ట గోడ పత్రిక ఆవిష్కరణ

**చంద్రుగొండ ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయం ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించిన గోడపత్రికలను మంగళవారం కల్లూరు మండలం లోని నారాయణపురం గ్రామంలో రాష్ట్ర రెవిన్యూ, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మే నెల 6వ తేదీన ఈ ఆలయంలో ప్రతిష్ట కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలో దాతల సహాయంతో పూర్తయింది. శబరిమల వెళ్లలేని భక్తుల కోసం తెలంగాణ శబరిమలై ఆలయంగా దీనిని నిర్మించారు. ఇప్పటికే సుమారు 200 మంది అయ్యప్ప భక్తులు మాలధారణ ధరించారు. ఆలయ ప్రతిష్ట కార్యక్రమం అయిన వెంటనే 200 మంది స్వాములు 18 మెట్ల ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకొని ఇరుముడలను సమర్పించే విధంగా



ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, జక్కంపూడి శ్రీనివాసరావు, యనమనగండ్ల శివ, సుంద్రు విజయ్, బొగ్గుల శివ నాగిరెడ్డి, పోట్రు వేణు, ధారా రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కార్మిక వర్గం ఐక్యం అవసరం

**ములకలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

దేశ రాజ్యాంగం మరియు దాని ద్వారా లభించిన హక్కులను పరిరక్షి ంచుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం నిమ్మల మధు మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు అమోఘమని, ఆయన అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులను కల్పించిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు



వ్యక్తం చేస్తూ, కార్మిక మరియు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకించేందుకు శ్రామిక వర్గం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంటా శ్రీనివాసరావు, చిక్కుల శ్రీను, వర్క రుక్మధరావు, మేకల రమేష్, బిబినేని వెంకన్న, మంగయ్య, రంగా, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి స్ఫూర్తిదాత అంబేద్కర్

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**పాల్వంచ టౌన్ ,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:**

ప్రపంచానికి స్ఫూర్తిదాతగా నిలిచిన మహోన్నత నేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ చిన్ననాటి కష్టనష్టాలు, అవమానాలను అధిగమించి ప్రపంచానికి మార్గదర్శకుడిగా ఎదిగిన ధీశాలి అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనం వంటి దురాచారాలను నిర్మూలించేందుకు ఆయన జీవితాంతం పోరాడారని చెప్పారు. రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం సాధించాలని అంబేద్కర్ లక్ష ్యంగా పెట్టుకున్నారని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ పోరాట మార్గాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. దళితులు, స్త్రీలకు హక్కులు సాధించిపెట్టిన అంబేద్కర్ భావజాలాన్ని సమాజంలో విస్తృతంగా



తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమానత్వం, న్యాయం కలిగిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, నామ కీర్తి, నూనావత్ శ్యామల, గొర్లె అన్నపూర్ణ, నాయకులు వీ. పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి, ఎస్‌పి రెహమాన్, నరేష్, గౌస్ పాషా, దినేష్, పండు, గుర్రం వెంకటరత్నం, రామాచారి, లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు, కోమటి శ్రీను, జకీరయ్య, రాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి

**- రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

డీఏ, పిఆర్సీ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో పలు సమస్యల సాధనకై స్థానిక బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద చేపట్టిన నిరసన దీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని, 51 శాతం ఫిట్మెంట్‌తో కూడిన పీఆర్సీని ఆలస్యం చేయకుండా ప్రకటించాలని కోరారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డీఏలను, రిటైర్మెంట్ పొందిన వారికి అందాల్సిన బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. మేనిఫెస్టోలో




ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధానానికి స్వస్తి పలికి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 17 శాతం, 13 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులందరికీ మెరుగైన వైద్యం కోసం హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, బ్యాంకు ద్వారా జీతాలు పొందే వారికి బీమా రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న ఈ పోరాటం జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, గనిగళ్ల వీరాస్వామి, వంగ వెంకట్, ఏర్వ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక తనిఖీలు

**పాల్వంచ టౌన్ , ఏప్రిల్ 14,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మంగళవారం పాల్వంచ పట్టణంలోని పలు రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా సివిల్ సప్లై డీఎస్ఓ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటి రాజు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను అధికారులు పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పంపిణీపై వారి అభిప్రాయాలను సేకరించారు. సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలని సూచిస్తూ, అవసరమైన సలహాలు ఇచ్చారు. అలాగే రేషన్ డీలర్ల ఆథరైజేషన్ పత్రాలు, స్టాక్ వివరాలు, పంపిణీ రికార్డులను అధికారులు పరిశీలించారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల ద్వారా రేషన్ సరఫరా వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నదే లక్ష ్యమని అధికారులు తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

**ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 14( ప్రభాతవార్త ):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు





యువకులు దుర్మరణం చెందారు. మత్తుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నగరం కైకొండాయిగూడెం చెందిన పందుల పనింద్ర కుమార్ (18) రాగం లోకేష్ (16)మంగళవారం మధ్యాహ్నం బైక్ పాండురంగపురం వెళ్లారు. తిరిగి కైకుండగడం వస్తుండగా జయనగర్ కాలనీ బోర్డు సమీపంలో ఒక వ్యక్తిని తప్పించే బోయి పోలీస్ చెక్ పోస్టుకు వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పనింద్ర కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా లోకేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఫణింద్ర డిగ్రీ, లోకేష్ ఇంటర్ చదువుతున్నారు. అప్పుడే ఇంటి వద్ద నుండి వెళ్లిన తమ కుమారులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. యువకుల మృతితో కైకొండయిగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అత్యవసర సమావేశంలో పసుమరి

**కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ కర్మాన్ఘాట్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అత్యవసర సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ ్మనారాయణ అధ్యక్ష స్థానం వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ రాజకీయంగా ముందుకు వచ్చి రాజకీయాల్లో చురుకైన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. బీద ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు చదువు నిమిత్తం మరియు ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకు మహాసభ అండగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో తమ చేసిన సేవా కార్యక్రమాలని నివేదించడం జరిగింది.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:**



రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని జానంపేట ఏడూళ్ళ బయ్యారం,ఎక్స్ రోడ్లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఎమ్మార్పీఎస్ నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దళిత, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకుముఖ్య అతిథులుగా ఏడుల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్ హాజరై అంబేద్కర్ సేవలను స్మరించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14:**



మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో....

మణుగూరు మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము హుస్సేన్, మాదిగ బోయల వెంకటేశ్వర్లు, మాదిగ చెక్క రమేష్ మాదిగ, పడుతూరి ప్రసాద్ మాదిగ, బాబన్న మాదిగ, అర్రా కనకన్న మాదిగ, నాగరాజు, రమేష్ మాదిగ, బీసీ సంఘం నాయకులు నాగరాజు, జీవి, తదితరులు పాల్గొన్నారు.

## - మాదిగ జేపీసీ ఆధ్వర్యంలో....

మాదిగ జేపీసీ ఆధ్వర్యంలో మంగళవారం మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతిని ఘనంగా నిర్వహించారు. మాదిగ జేపీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు మణుగూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుంకన్నపల్లి నాగరాజు, కన్నెగంటి వేణు, పోడుతూరి విక్రమ్, బోయిల్ల రాజు, శ్రీరామ్మూర్తి, రవి, సందీప్ మధు, ప్రశాంత్, సిద్దెల కృష్ణ, లింగంపల్లి రమేష్, రావులపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ అనిల్ కుమార్, ప్రవీణ్,మధు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం

## - భద్రతపై అవగాహన కల్పించిన అధికారులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ సూర్య ప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, సీఐ అశోక్ రెడ్డి, యూడీసీ పద్మ, ఎంఈఓ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన రచించిన భారత రాజ్యాంగం వల్ల దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాడిద మహేష్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం అనే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింతగా ప్రోత్సహించేలా సాగింది.

# విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యం

## - సర్పంచ్ మందా నాగరాజు



బూర్గంపహాడ్, ప్రభాతవార్త: విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవు తుందని బూర్గంపహాడ్ మేజర్ గ్రామపంచాయ తీ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. మండ ల కేంద్రంలోని అంబేద్కర్ కా లనీలో ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జ యంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ తోకల మో హన్ రావు అధ్యక్షత వహించగా సర్పంచ్ నా గరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మే ధావి ఆయన అన్నారు. అనేక ఆటుపోట్లు ఎ దుర్కొంటూ రాజ్యాంగాన్ని రాసే స్థాయికి అం బేద్కర్ చేరుకున్నాడని ఆయన అందరి వాడే అని ప్రపంచవ్యాప్తంగా ఆయనకు అందరూ అ భిమానులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. బోధించు... సమీకరించు.. పోరాడు.. అనే ని నాదం దళితులను ఒక ఐక్యతను పూజిస్తుం దని దళితుల ఆశాజ్యోతి దైవం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఆయన అన్నారు. సమాజం లో అ సమానతలు తొలగిపోవాలంటే విద్య తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోకల రాజారామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించేందుకు ఎక్కువ శ్రద్ధ చూపాలని, తద్వారా ఆర్థిక అభివృద్ధితోపాటు సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ యన పేర్కొన్నారు. చదువుకోకపోవడం వల్ల అనేక దుర్ వ్యసనానికి లోనైనా యువత చెడు మార్గంలో పయనిస్తూ సమాజానికి ప్రశ్నార్థకం గా మారుతుందని ఆయన పేర్కొన్నారు. తొ లుత అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబే ద్కర్ జయంతి కేకును కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం మహా అన్నదాన కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం. కే సుపాక సీతారామరాజు, విద్యుత్ శాఖ ఉద్యోగి కేసుపాక పుల్లయ్య, సీనియర్ కా నిస్టేబుల్ కేసుపాక ప్రసాద్ రావు, ప్రముఖ గ్రామీణ వైద్యులు కేసుపాక మహేష్,ఏబిఆర్ యూత్ ఆర్గనైజర్స్ తోకల రవి ప్రసాద్, కేసు పాక రాజేష్, అలవాల దుర్గాప్రసాద్, తోకల నాగరాజు, తోకల రాము,తోకల సారయ్య, తోకల వినయ్ పవన్, తోకల సతీష్ కుమార్, తోకల రాము, మాగం టి కార్తీక్, ఆకాష్, కేసు పాక రఘు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో అంబేద్కర్ జయంతోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ అంబేద్కర్ పార్క్ ప్రాంగణంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏరియా జీ ఎం దుర్గ రామచందర్ పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవేత్త, సంఘ సంస్కర్తగా విశిష్ట స్థానం పొందారని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే చెందిన వారు కాకుండా, సమస్త భారత ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కలగాలని, విద్య, వైద్యం, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ రంగాలలో అణగారిన వర్గాలు అభివృద్ధి చెందాలని అంబేద్కర్ ఆశించిన లక్ష్యాలను సాధించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి , ప్రాజెక్ట్ అధికారులు యం శ్రీరామేశ్, వేణు మాధవ్ , ఈ.శ్రీనివాస్ డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి యస్ . రమేష్ డీజియం(సివిల్) జి.శివ ప్రసాద్, శ్రీ వై. రాంగోపాల్,, వి. కృష్ణం రాజు,వి. మధన్ నాయక్, కే.శ్రీనివాస్, ఎం. నరసింహారావు ఈ. సతీష్ కుమార్, ఎస్. కుమారస్వామి , మేకల ఈశ్వర్,వద్దే అప్పారావు, పద్దం శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్ , సింగు శ్రీనివాస్ గారు, డి.నరేష్, ఎస్. చంద్రకిరణ్ , వంశీకృష్ణ,ఇతర విభాగాల అధికారులు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సూపర్వైజర్లు, వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అసోసియేషన్ల సభ్యులు, పురజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

## - కె దుమ్ముగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి దుమ్ముగూడెం మండలంలో మంగళవారం వివిధ సంఘాలు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కే దుమ్ముగూడెం గ్రామంలో అంబేద్కర్ ఆర్మీ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సిఐ వెంకటప్పయ్యలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అంబేద్కర్ గొప్పతనాన్ని గురించి ప్రజలకు వివరించారు అనంతరం ములకపాడు గ్రామం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారుధర్మసమాజ్ పార్టీ మండల కోఆర్డినేటర్ జిలకర చంటి మహారాజ్ మాట్లాడుతూ మనం అన్నీ సౌకర్యాలతో బ్రతకాలని మన కోసం కన్నీరు కార్చి శత్రువులతో యుద్ధం చేసి పోరాడి పోరాడి మన తరుపున గెలిచిన ఒక మాతృత్వ గుణమున్న తాత్వికుడే డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం మండల కోఆర్డినేటర్ గద్దల సతీష్ మహారాజ్ పింగిలి రామ్ చరణ్ మహారాజ్ గురుచరణ్ పోడుతూరి ముత్యాలరావు కార్తీక్ వంశీ ప్రణయ్ క్రాంతి ముని కుమార్ రాము చినబాబు తేజ తదితరులు పాల్గొన్నారు.





## కుర్నపల్లిలో మద్యం అమ్మకాలు జరపరాదు

**- పంచాయతీ పాలకవర్గం తీర్మాణం**

**- మహిళా సంఘాల నిర్ణయం**

చర్ల, ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ):



మండల పరిధిలోని కుర్నపల్లి పంచాయతీలో నాటు సారా మరియు బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మాణం చేసారు. సర్పంచ్ శ్యామల తిరుపతి రావు ఉపసర్పంచ్ మడివి శ్రీను వార్డు సభ్యులు శ్యామల అంతరావు కొమరం బాపనమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని



బెల్ట్ షాపులు మరియు సారా బట్టీలను తక్షణమే మూసివేయాలని అన్నారు. ఇక నుండి గ్రామంలో ఎటువంటి మద్యం అమ్మకాలు జరపరాదని అలా కాదని నాటు సారా మద్యం అమ్మకాలు జరిపే వారిని ఉపేక్షించేదిలేదన్నారు. మహిళా సంఘం సభ్యులు అమ్మకాలు జరిపే వారికి ముందస్తు హెచ్చరికలు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇర్ప రాజబాబు శ్యామల మాదవి ఇర్ప సమ్మక్కచ కొమురం వెంకటేశ్వర్లు ఇర్ప నరసింహారావు రమేష్‌లతో పాటు గ్రామ యువత ముఖ్యంగా మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వాహకులకు మరియు సారా బట్టీల యజమానులకు ఇప్పటికే తెలియజేసారు. నాటు సారా వల్ల కలిగే అనర్థాలను అరికట్టి కుర్నపల్లిని మద్యపాన రహిత గ్రామంగా మార్చేందుకు గ్రామస్థులందరూ ఏకమై ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

## ముదిగొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ముదిగొండ, ప్రభాతవార్త:



ముదిగొండ మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షి ంచి, పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏసిపి తిరుపతిరెడ్డి

ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 14:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా న్యూ లక్ష్మీ ్మపురంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ తిరుపతి రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి దిశానిర్దేశకమని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ మురళి, ఎస్సై అశోక్, హరిత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, గ్రామస్తులు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**

**- పూలమాలలు వేసి నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జూలూరుపాడు మండలంలో మంగళవారం అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చంద్రుగొండ క్రాస్ రోడ్ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సైతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. దేశ రాజ్యాంగ నిర్మాణం, చట్టాల అమలులో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. అయన అత్యంత పేదరికంలో పుట్టి చిన్నతన్నంలో ఎన్నో కష్టాలు అనుభవించి చదువు ద్వారా రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారని గుర్తుచేసారు. నేటి సమాజం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ చిన్నతనం నుండే ప్రతి ఒక పౌరుడు దేశభక్తితో, జాతీయ భావాలను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, తహశీల్దార్ శ్రీనివాస్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్, పలు శాఖల అధికారులు ఉద్యోగులతో పాటు నాయకులు సర్పంచులు కొర్సా రమేష్, బానోతు సుమలత, బాదావత్ రాంబాబు, సంఘం లక్ష్మీ ్మ కుమారి, చింతా జగన్నాథం, పలువురు సర్పంచులతోపాటు ఉప సర్పంచ్ లు, నాయకులు వేల్పుల నరసింహారావు, రామిశెట్టి రాంబాబు, లేళ్ళ అప్పిరెడ్డి, అల్లాడి నరసింహారావు, దుద్దుకూరు మధుసూదన్ రావు, దుద్దుకూరు సుమంత్, మల్లెల నాగేశ్వరరావు, సిరంశెట్టి రామారావు, నర్వనేని పుల్లారావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ,



ఆర్కే నాయుడు, మెంతుల కృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు, పలువురు నాయకులతోపాటు దళిత సంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వెంగన్నపాలెం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి, వెంగన్నపాలెం అంబేద్కర్ యూత్ నాగరాజు, పవన్, నరేందర్, నాగరాజు, ఎమ్మార్పీఎస్ సాయికుమార్, కిరణ్, బీసీ సంఘం నాయకులు బాపట్ల మురళి, వేపూరి నరసింహారావు, తంబర్ల పుల్లారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, కాకటి కృష్ణ, గార్లపాటి వెంకటి, చెంగల నరసింహారావు, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్"

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులతో పాటు నాయకులతో కలిసి రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రతా విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనదారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

**- జగన్నాథపురంలో చలివేంద్రం ప్రారంభం**

ములకలపల్లి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ములకలపల్లి మండలవ్యాప్తంగా ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**- కార్యాలయాల్లో నివాళులు:..**

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలక్షి ్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రామారావు బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.

జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంజా వినోద్ నివాళులర్పించిన అనంతరం, మెయిన్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారానే సామాన్య ప్రజలు సైతం అధికారాన్ని నిర్ణయించే శక్తిని పొందారని పేర్కొన్నారు. జయంతిని పురస్కరించుకుని పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ వినోద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నో కష్టాలను అధిగమించి, ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి దిక్సూచిలా నిలిచిన మేధావి అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని కోరారు.

**- మండలవ్యాప్తంగా వేడుకలు:**

ముకమామిడి పంచాయతీలో సర్పంచ్ కొర్స ఆదిలక్షి ్మ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ జలగం మాధవి, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, వార్డు సభ్యులు, నాయకులు సోయం బోడప్ప, మీడియం నారాయణ, రామాచారి, కూరం రామకృష్ణ, గుంటూరు సాయి, రామ్మోహన్, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

